


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 27-06-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 246 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

### 29వ తేదీ వరకు విశాఖ పర్యటనకు వచ్చిన వెంకయ్యనాయుడు



విశాఖ నగర ప్రథమ పౌరురాలు హోదాలో ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు కు స్వాగతం పలికిన మేయర్ జి.హరి వెంకట కుమారి, చిత్రంలో కలెక్టర్ వి.వినయ్ చంద్, మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నౌకాదళ అధికారి వైస్ అడ్మిరల్ ఏ.బి. సింగ్ తదితరులు

విశాఖపట్నం : నగరంలో పర్యటనకు విచ్చేసిన గౌరవ భారత ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు కు విశాఖ విమానాశ్రయంలో శనివారం ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో ఉదయం గం. 11: 45 ని.లకు విశాఖపట్నం చేరుకున్నారు. ఆయనకు ప్రజా ప్రతినిధులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి కి పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నౌకాదళ అధికారి వైస్ అడ్మిరల్ ఏ.బి. సింగ్, విశాఖ మేయరు జి.వి.హరి కుమారి, విశాఖ పోర్టు చైర్మన్ కె. రామ్మోహన్ రావు, జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్, పోలీసు కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా, ఎమ్ఎల్సీ పి.వి.మాధవ్, తదితరులు స్వాగతం పలికారు. తరువాత ఆయన నేరుగా విశాఖ పోర్ట్ ట్రస్ట్ గెస్ట్ హౌస్ కి వెళ్లారు.



విశాఖపట్నం పోర్టు అతిథి గృహం వద్ద భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

### నౌకాయాన రంగంలో

## దేశాన్ని అగ్రగామిగా నిలపాలి

- ప్రాచీన భారతదేశం ఈ రంగంలో ముందువరసలో నిలిచింది, నాటి వైభవాన్ని తిరిగి తీసుకురావాలి
- భారతదేశ ఆర్థిక వ్యవస్థలో నౌకాశ్రయాల పాత్ర కీలకం
- ఉపరాష్ట్రపతికి ప్రజెంటేషన్ ద్వారా పోర్టు పురోగతి వివరాలను వెల్లడించిన విశాఖపట్టణం పోర్టు ట్రస్టు చైర్మన్
- విశాఖ ట్రస్టు విస్తరణ ప్రణాళికలను అభినందించిన ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



విశాఖపట్టణం : భారతదేశ ఆర్థిక వ్యవస్థలో నౌకాయాన రంగానిది కీలక పాత్ర అని ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఇందుకోసం భారత నౌకాయాన రంగాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలిపేందుకు మరింత కృషి జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న ఉపరాష్ట్రపతికి శనివారం నాడు పోర్టు చైర్మన్ కె.రామ్మోహన్ రావు ఇతర అధికారులు కలిసి పోర్టు పురోగతికి సంబంధించిన వివిధ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. 103 ఎకరాల్లో రూ.406 కోట్లతో ఫ్రీ ట్రేడ్ అండ్ వేర్‌హౌజింగ్ జోన్ (ఎఫ్‌టీడబ్ల్యూజెడ్) ఏర్పాటు చేయనున్న విషయాన్ని ఉపరాష్ట్రపతికి ట్రస్టు చైర్మన్ వివరించారు. దీంతోపాటు ఇతర అంశాల్లోనూ ట్రస్టు సాధిస్తున్న పురోగతిని ఉపరాష్ట్రపతి అభినందించారు. అనంతరం

తరువాయి 2లో..



### విద్యా రంగం రాబోయే ఐదేళ్లలో

## విప్లవాత్మక మార్పులు

### విద్యాశాఖ అధికారులతో మంత్రి ఆదిమూలపు సురేష్ వీడియో కాన్ఫరెన్స్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పాఠశాల విద్యను బలోపేతం చేసేందుకు ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయంతో "ఆంధ్రప్రదేశ్ అభ్యసన పరివర్తన సహాయక పథకం" (SALT) అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. శనివారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయం నుంచి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వాడ్రేవు చినవీర భద్రుడు, సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు కె.వెట్రిసెల్వి, పాఠశాల విద్య సలహాదారు (ఇన్ఫ్రా) ఎ.మురళి, సీమ్యాట్ డైరెక్టర్ వి.ఎన్.మస్తానయ్య పాల్గొన్నారు. ఐదేళ్ల (2021-22 సంవత్సరం నుండి 2026-27 వరకు) కాల పరిమితి కలిగిన ఈ పథకానికి అంతర్జాతీయ పునర్నిర్మాణ అభివృద్ధి బ్యాంకు (IBRD) 250 మిలియన్ అమెరికన్ డాలర్ల (1,860 కోట్ల రూపాయలు) ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి అన్నారు. దీంతో రాబోయే ఐదేళ్లలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు జరుగుతాయన్నారు.

ఈ పథకం ద్వారా పునాది అభ్యసనాన్ని బలోపేతం చేయడం, ఉపాధ్యాయ-విద్యార్థుల పరస్పర సంబంధాలను, బోధనా నాణ్యతను మెరుగుపరచడం, సంస్థాగత సామర్థ్యాలను, సామాజిక సంస్థల ప్రమేయాన్ని బలోపేతం చేయడం ద్వారా నాణ్యమైన సేవలను అందించడం వంటి ముఖ్యమైన మూడు కీలక అంశాలపై దృష్టి సారించి, రాష్ట్రంలో అభ్యసనాభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఇది ప్రపంచ బ్యాంకు

తరువాయి 2లో..

### అయోధ్య అభివృద్ధిపై

## మోదీ యోగి సమావేశం



దిల్లీ: అయోధ్య నగరంలో జరుగుతున్న అభివృద్ధి ప్రాజెక్టులను సమీక్షించే నిమిత్తం ప్రధాని మోదీ శనివారం ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆందిత్యనాథ్‌తో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈ నెలలో వారిద్దరి మధ్య జరిగిన రెండో సమావేశం ఇది. అయోధ్య రామాలయ నిర్మాణం కోసం చేపట్టిన భూముల కొనుగోలులో అవినీతి చోటుచేసుకుందని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. దాంతో తాజాగా నిర్వహించిన సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా.. నేటి సమావేశంలో మెరుగైన మౌలిక సదుపాయాలు, రైల్వే స్టేషన్, విమానాశ్రయంతోపాటు అయోధ్య అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను యోగి ప్రధానికి సమర్పించారు.

ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ.. అక్కడి రాజకీయాలు వేడెక్కిన సంగతి తెలిసిందే. ఒకదశలో ముఖ్యమంత్రిని కూడా మార్చుతారంటూ ఊహాగానాలు వినిపించాయి. ఆ క్రమంలో కొద్దిరోజుల క్రితం యోగి దిల్లీలో మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డాతో భేటీ అయ్యారు.

## టీకాలు వేసుకోని వారిలో వేగంగా వ్యాప్తి

### - అత్యంత వేగంగా వ్యాపిస్తోన్న కరోనా రకమిదే - డబ్ల్యూహెచ్ఓ చీఫ్ టెడ్రోస్



జెనీవా: కరోనాలో పుట్టుకొచ్చిన అనేక రకాల్లో 'డెల్టా' వేరియంటే అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతోన్న రకమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రస్ అధానోమ్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక, టీకాలు వేసుకోనివారే ఎక్కువగా దీని బారిన పడుతున్నారని ఆయన హెచ్చరించారు. "డెల్టా వేరియంట్‌పై యావత్ ప్రపంచం కలవరపడుతోంది. డబ్ల్యూహెచ్ఓ కూడా దీనిపై ఆందోళన చెందుతోంది. ఇప్పటి వరకు గుర్తించిన అన్ని కరోనా రకాల్లో ఇదే అత్యంత వేగంగా వ్యాపిస్తోన్న వేరియంట్. కనీసం 85 దేశాల్లో డెల్టా కేసులు బయటపడ్డాయి. టీకాలు వేసుకోని వారిలో మరింత వేగంగా వ్యాప్తి చెందుతోంది" అని టెడ్రస్ చెప్పుకొచ్చారు. కాగా ఇటీవల చాలా దేశాలు కరోనా నిబంధనలను సడలిస్తూ వస్తున్నాయని, దీంతో ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కేసులు పెరగడం ప్రారంభమైందని తెలిపారు. కరోనా వైరస్ మరింత

తరువాయి 2లో..



# కోవిడ్ నిబంధనలు పాటించాలి

## - కరోనా వ్యాప్తిలోనే ఉంది - కరోనా సడలింపుగా భావించరాదు - మూడవ దశను ఆహ్వానించవద్దు



శ్రీకాకుళం : ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. రోజు వారీ వ్యవహారాలు సాఫీగా జరగాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కర్ఫ్యూలో కొంత సడలింపు ఇవ్వడం జరిగిందని అయితే దానిని కరోనా సడలింపుగా భావించరాదని ఆయన స్పష్టం చేశారు. కరోనా నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. కరోనా పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొంటూ మూడవ దశ విస్తృతిపై వస్తున్న వార్తలను గమనించాలని సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేష్ కరోనా పరిస్థితుల వివరాలను తెలియజేశారు. జిల్లాలో రెండో విడతలో ఆక్సిజన్ కొరత ఏర్పడే పరిస్థితి వచ్చిందని, ఆ సమయంలో రోజుకు 45 టన్నుల ఆక్సిజన్ అవసరం అయిందని ఆయన చెప్పారు. మూడవ దశ వస్తే దాన్ని ఎదుర్కొనుటకు జిల్లాలో అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చెప్పారు. ప్రత్యేకంగా ఒక ఆక్సిజన్ యూనిట్ ను లావేరు మండలంలో ప్రైవేటు రంగం సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. శ్రీకాకుళంలో ఉన్న ఆసుపత్రులతోపాటు టెక్కలి జిల్లా ఆస్పత్రి, పాలకొండ, రాజాం ఏరియా ఆసుపత్రులలో కూడా ఆక్సిజన్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండుటకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో నేవి సహకారంతో రెండు ఆక్సిజన్ యూనిట్లు నెలకొల్పడం జరిగిందని, డాక్టర్ రెడ్డి ల్యాబ్ సామాజిక బాధ్యత క్రింద రెండు యూనిట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అందులో భాగంగా జిల్లాలో ఆక్సిజన్ యూనిట్లు ఏర్పాటు జరుగుతుందని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో బెడ్ ల సంఖ్యను పెంచుటకు అన్ని చర్యలు చేపట్టామని అయన చెప్పారు. రెండవ దశ వరకు జిల్లాలో 2,409 బెడ్లు ఉండేవని వాటిని చెప్పారు. బెడ్ల సంఖ్యను పెంచుటకు ప్రైవేటు ఆసుపత్రుల సహకారం కూడా తీసుకుని ప్రైవేటు ఆస్పత్రుల గరిష్ట సామర్థ్యం మేరకు బెడ్లను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సైతం అధిక సామర్థ్యంగ మేరకు ఉపయోగించుకుంటామని ఆయన చెప్పారు. ఆక్సిజన్ యూనిట్లు ఉన్న ఆసుపత్రులలో ఆక్సిజన్ పైప్ లైన్ లను ఏర్పాటు చేస్తున్నామని అందుకు అవసరమయ్యే పరికరాలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కోవిడ్ పరీక్షలను గూర్చి కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు సరాసరిన 4,200 పరీక్షలు చేయడం జరిగిందని, అత్యధిక కేసులు నమోదు సమయంలో రోజుకు 7 వేలు పరీక్షలు వరకు చేయడం జరిగిందని చెప్పారు. కేసులు అధికంగా ఉన్న సమయంలో నమూనా పరీక్షలలో 25 శాతం వరకు పాజిటివ్ కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం 5 శాతం వరకు కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. జిల్లాలో కొత్తూరు, పాతపట్నం, సారవకోట, భామిని, కవిటి, శ్రీకాకుళం అర్బన్, పోలాకి, సీతంపేట మండలంలో కొన్ని ప్రాంతాల్లో పరీక్షలలో 5 శాతానికి పైగా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయని వాటిపై ప్రత్యేక దృష్టిని సారించామని చెప్పారు. పాజిటివ్ కేసులు ఎక్కువగా వస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తామని ఆయన తెలిపారు. కోవిడ్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పక్కాగా అమలు చేసేటట్లుగా చర్యలు చేపడతామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై అపరాధ రుసుము విధిస్తామని పేర్కొన్నారు. కంటైన్మెంటు జోన్ లను పక్కాగా అమలు చేస్తామని, హోమ్ ఐసోలేషన్ లో ఉన్న వారు విధిగా ఇంట్లోనే ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అధిక కేసులు వస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక పరిశీలన ఉంటుందని ఆయన పేర్కొంటూ కేసులు వస్తున్నప్పటికీ భయపడాల్సినంత పరిస్థితి లేదని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. హోమ్ ఐసోలేషన్ లో ఉన్నవారికి మెడికల్ కిట్లు అందించడం, వారు బయటకు రాకుండా చూడటం ప్రధాన చర్యగా భావిస్తున్నామని చెప్పారు. పాజిటివ్ కేసులు జిల్లాలో మూడు వేలకు పైగా ఉన్నాయని ఆయన చెప్పారు. కోవిడ్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించుటకు సోమ, మంగళ, బుధ వారాలలో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలను నిర్వహించుటకు నిర్ణయించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ మేరకు పోస్టర్లను తయారు చేయడం జరిగిందని అయన పేర్కొన్నారు. కరోనా వ్యాప్తి నియంత్రణ వ్యక్తిగత ప్రవర్తనలోనే ఉందని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన తెలియజేస్తూ ప్రస్తుతం డెల్టా వేరియంట్ వ్యాప్తిలో ఉన్నట్లు వార్తలు చూస్తున్నామని తెలిపారు. కోవిడ్ వ్యాక్సినేషన్ పై మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు దాటిన వారు 19.50 లక్షల నుండి 20 లక్షల వరకు ఉంటారని అంచనా ఉందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 8.30 లక్షల మందికి వాక్సినేషన్ జరిగిందని, ఇది జనాభాలో 45 శాతం అని ఆయన అన్నారు. 18 సంవత్సరాల పైబడిన వారికి ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపడతామని కలెక్టర్ అన్నారు.

**అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు :**

ప్రైవేట్ ఆస్పత్రులలో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు పిర్యాధులు అందితే కఠిన చర్యలు చేపడతామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మందులు ఎక్కువ ధరలకు విక్రయించే వారిపై చర్యలు చేపడతామని మరో ప్రశ్నకు బదులుగా కలెక్టర్ చెప్పారు. దీనిపై సంబంధిత అధికారులతోతనిఖీలు చేయిస్తామని తెలిపారు. జిల్లాలో కరోనా ప్రవర్తన నియమావళి ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రతి ఒక్కరూ సామాజిక దూరాన్ని విధిగా పాటించాలని, మాస్కు ధరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని తదనుగుణంగా ఎక్కడ ఎక్కువమంది గుమి గూడరాదని మరో ప్రశ్నకు స్పందిస్తూ ఆయన తెలిపారు.

**98 బ్లాక్ ఫంగస్ కేసులు నమోదు :**

జిల్లాలో 98 బ్లాక్ ఫంగస్ కేసులు నమోదు అయ్యాయని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తెలిపారు. ప్రస్తుతం 36 మంది ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్నారని, 11 మంది మృతి చెందారని ఆయన వివరించారు.

పోలీస్ సూపరింటిండెంట్ అమిత్ బర్దార్ మాట్లాడుతూ కోవిడ్ పై ప్రజలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కోవిడ్ నిబంధనలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు ప్రజలకు ప్రభుత్వానికి కాదని ప్రజలకు కరోనాకు అని గమనించాలని ఎస్పి సూచించారు. విధిగా నిబంధనలు పాటించాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. మార్కెట్ల వద్ద పరిశీలిస్తే ప్రజలు అధిక సంఖ్యలో ఉంటున్నారని, ఇటువంటి పరిస్థితుల వలన కరోనా వ్యాప్తి చెందుతుందని ఆయన చెప్పారు. కరోనా వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరిలో ప్రవర్తనా పరమైన మార్పు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించి వ్యాప్తిని అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలని ఆయన వివరించారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం కర్ఫ్యూలో సడలింపు ఇచ్చిందని ఆ సమయంలో మాత్రమే మన పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. సాయంత్రం 6 గంటల తరువాత కూడా ఎక్కువ మంది వివిధ కారణాలు చెపుతూ బయటకు వస్తున్నట్లు గమనిస్తున్నామని ఆయన చెప్పారు. బయటకు తిరగడం అంటే కరోనాను ఆహ్వానించడమే అని అది ప్రజల చేతుల్లోనే ఉందని అన్నారు. బయటకు రావడం ద్వారా ఆరోగ్యానికి సవాళు విసురుతున్నారని ఎస్పి ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వ్యాపార సంస్థలు సాయంత్రం ఐదు గంటలకు మూసివేయాలని, ఆరు గంటల నాటికి ఇంటికి చేరాలని ఆయన తెలిపారు. మార్కెట్లకు వెళ్లే వ్యక్తులు భౌతిక దూరాన్ని విధిగా పాటించాలని ఆయన కోరారు. దుకాణాలకు వెళ్లేవారు కాంటాక్ట్ లెస్ షాపింగ్ చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగిన బహిరంగ సభలనును గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా తమ దృష్టికి వచ్చిన వాటిపై అపరాధ రుసుములను వేశామని, నోటీసులను జారీ చేశామని ఆయన వివరించారు. కరోనా అనేది వ్యక్తిగతంగా కాకుండా సమూహంగా టార్గెట్ చేస్తుందని అందరూ గమనించాలని ఆయన సూచించారు.

ఈ మీడియా సమావేశంలో లో జాయింట్ కలెక్టర్లు సుమిత్ కుమార్, డాక్టర్ కే.శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె.సి. చంద్ర నాయక్, మైక్రో బయాలజీ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ మారాలి



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మక్దూమ్ భవన్‌లో ఏపీ నిరుద్యోగుల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరై మాట్లాడారు.'ఏ ప్రభుత్వంలో లేని ఆశలు ఈ ప్రభుత్వంపైన ఉన్నాయి. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని జగన్ చెప్పారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయిపోయింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఆ ఉద్యోగాలు తానే ఇచ్చినట్లు చెప్పుకుంటున్నారు. వాలంటీర్ ఉద్యోగాలు కూడా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కింద చూపిస్తున్నారు. రాష్ట్రంలో 30 శాతం ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆర్థిక శాఖ తెలిపింది. ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో ప్రకటించకుండా.. పది వేల పోస్టులకు నోటిఫికేషన్లు ఇచ్చారు. ఉద్యోగాలు ఇస్తానని అధికారంలోకి వచ్చి నిరుద్యోగులను మోసం చేస్తోంది ప్రభుత్వం. విద్యార్థి, యువజన సంఘాల పోరాటం ఫలితంగా జాబ్ క్యాలెండర్ మారాలి' అని రామకృష్ణ అన్నారు.

## 10 లీటర్ల నాటుసారాతో ఒకరు అరెస్టు



గొలుగొండ : 10 లీటర్ల నాటుసారాతో ఒకర్ని అరెస్టు చేసినట్లు గొలుగొండ ఎస్సై ధనుంజయనాయుడు తెలిపారు. చీడిగుమ్మల గ్రామానికి చెందిన అప్పలనాయుడు వద్ద 10 లీటర్ల నాటుసారా పట్టుకోవడం జరింగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన్ను అరెస్టు చేయడం జరిగిందన్నారు.

## రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి




గాజువాక: రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటూ ఢిల్లీలో రైతులు చేస్తున్న నిరసన దీక్షలు ఏడు నెలలు కావస్తున్నా ప్రధానమంత్రి మోడీ పట్టించుకున్న పాపాన పోలేదని సిపిఎం నాయకులు సుబ్బారావు అన్నారు. గాజువాక తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతు ఉత్పత్తులను మార్కెట్ యార్డ్ ల ద్వారా వాళ్ల అమ్ముకున్న విధానాన్ని తీసుకురావాలని తదితర సమస్యల పైన ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కార్మిక చట్టాలను కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు చట్టాలుగా సవరిస్తూ, రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, అలాగే విద్యుత్ సంస్కరణలను అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేకంగా రైతుల గురించి సవరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో ఉండగా ఇలాంటి చట్టాలు తీసుకువచ్చి ఇటు రైతులను అటు కార్మిక వర్గాన్ని అణగదొక్కే విధంగా మోడీ విధానాలు ఉన్నాయని ఇదే కనుక జరిగితే ఈ పోరాటాలు ఉధృతం చేసి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.

అనంతరం మండల రెవెన్యూశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రాంబాబు, రాజేంద్ర ప్రసాద్, రమణ, గోలగాని అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు మండల వైసీపీ అధ్యక్షులుగా జల్లిబాబులు నియామకం



కొయ్యూరు : కొయ్యూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా జల్లి బాబులును పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నియమించారు. ఈ సందర్భంగా జల్లి బాబులు మాట్లాడుతూ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ తనపై పెంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

మొదటి పేజీ తరువాయి

## విద్యా రంగం రాబోయే ఐదేళ్లలో విప్లవాత్మక మార్పులు

ప్రత్యేక ప్రాజెక్టు అని, మన రాష్ట్రంలో గత పదేళ్లలో ఇలాంటి ప్రాజెక్టు అమలు జరగలేదని పేర్కొన్నారు. ఫలితాలే లక్ష్యంగా అమలయ్యే ఈ ప్రాజెక్టును నిర్వహణ సామర్థ్యం కలిగిన రాష్ట్రాలకు మాత్రమే ప్రపంచ బ్యాంకు ఇస్తుందని మంత్రి చెప్పారు.

ఇలాంటి ప్రాజెక్టు మన రాష్ట్రానికి రావడం గర్వకారణం అని కొనియాడారు. సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఈ పథకం అమలు జరుగుతుందన్నారు. ఇందుకోసం అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన సలహా సంస్థల నుంచి కన్సల్టెంట్లను ఎంపిక చేయనున్నామన్నారు. రాష్ట్రంలో ఈ పథకం పర్యవేక్షణ కోసం ఒక ఐఏఎస్ అధికారి, జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని నియమిస్తామని మంత్రి తెలిపారు. కడప జిల్లాలో ఫిజికల్లీ ఛాలెంజ్డ్ పిల్లల కోసం ఏర్పాటయిన వైఎస్సార్ విజేత స్కూల్ తరహాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పథకానికి చెందిన ప్రధాన అభివృద్ధి లక్ష్యాలు, ఫలిత రంగాల కార్యాచరణ ప్రణాళికను మంత్రి వివరించారు.

**ప్రాజెక్టు ప్రధాన అభివృద్ధి లక్ష్యాలు**

-అభ్యసన ఫలితాల సాధనకు వీలుగా బోధనా పద్ధతుల నాణ్యతను వృద్ధిపరచటం, పాఠశాల నిర్వహణను బలోపేతం చేయడం.

- పర్యావరణ మరియు సామాజిక నిబద్ధతా ప్రణాళికను అమలు పరచడం.

-వాటాదారుల భాగస్వామ్య ప్రణాళికను అమలు చేయడం.

- కార్మికుల నిర్వహణ ప్రణాళికను అమలుపరచడం.

**ఫలితా రంగాల కార్యాచరణ ప్రణాళిక**

-పునాది అభ్యసన సామర్థ్యాలను అభివృద్ధి చేయడం.

-ప్రారంభ శిశు సంరక్షణ విద్యను (ECCE) పాఠశాలకు అనుసంధానించటం.

-అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ అందించటం.

-సామర్థ్యాల కేంద్రీకృత, ఆటపాటల- ఆధారిత బోధన నమూనాకు సహాయపడటం.

-తరగతి గది అభ్యసన వాతావరణాన్ని మెరుగుపరచడంతో పాటుగా పాఠశాల భద్రత, మరుగుదొడ్లు, తాగునీరు వంటి మౌలిక సౌకర్యాలను కల్పించడం.

-ఆంధ్రప్రదేశ్ లోని 15వేల పాఠశాలలలో 'నాడు-నేడు' పనులను పూర్తిచేయడం.

-ప్రామాణిక ప్యాకేజీ ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాలను మెరుగుపరచడం.

-ప్రామాణిక సాధనాన్ని (Standardized tool) ఉపయోగించి తరగతి గది బోధనను పరిశీలించడం.

LMS (లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ ), SCERT, DIET లను అనుసంధానం చేయడం.

- ఉపాధ్యాయ శిక్షణలను నిర్వహించడం.

- రాష్ట్ర స్థాయి సాధన మదింపు సర్వే నిర్వహించడం.

- రాష్ట్ర మదింపు బృందం ఏర్పాటు చేయడం

- స్వీకృత అభ్యసన కార్యక్రమాలకు నిర్వహించడం.

- తల్లిదండ్రుల కమిటీతో పాఠశాలలో సామాజిక తనిఖీని నిర్వహించడం.

- పాఠశాల నాయకులకు శిక్షణనివ్వడం.

-విద్యా నిర్వహణ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయడం.

- పాఠశాల భద్రత, విపత్తు ప్రమాద నిర్వహణ

- పర్యావరణ మరియు సామాజిక అంశాల నిర్వహణ బృందం ద్వారా పర్యావరణ మరియు సామాజిక వ్యవస్థలను మదింపు చేయడం.

- పాఠశాల పనితీరు మూల్యాంకన పట్టికలను రూపొందించడం.

- సమగ్రమైన సామాజిక తనిఖీ విధానాన్ని అనుసరించడం.

పై కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుపరచడం ద్వారా మన రాష్ట్రం విద్యా పరంగా ప్రపంచ స్థాయి ప్రమాణాలు సాధించేందుకు వీలు కలుగుతుందని అన్నారు.

## నౌకాయాన రంగంలో దేశాన్ని అగ్రగామిగా నిలపాలి



ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ ప్రపంచ వ్యూహాత్మక నౌకాయాన మార్గంలోనే భారతదేశం ఉండటం, దీనికి తోడు మన దేశానికి 7,517 కిలోమీటర్ల మేర తీరప్రాంతం ఉండటం, 200కు పైగా భారీ, చిన్న తరహా నౌకాశ్రయాలుండటం విశేషమని పేర్కొన్నారు. ఈ పోర్టులు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన తెలిపారు. భారతదేశం ప్రాచీన కాలంలోనూ బలమైన నౌకాయాన వ్యవస్థను కలిగి ఉండేదన్న విషయాన్ని గుర్తుచేసిన ఉపరాష్ట్రపతి, చోళ రాజులు, కళింగ రాజులు సముద్రాలపై చేసిన వ్యాపారం మనకు మార్గదర్శనం చేస్తోంద న్నారు. ఆ స్ఫూర్తితో ఈ రంగానికి పునర్వైభవం తీసుకురావాలని ఆయన సూచించారు.

భారతదేశంలో నౌకాయాన మౌలిక వసతుల గురించి ప్రస్తావించిన ఉప రాష్ట్రపతి భారతదేశంలో పోర్టుల ఆధారిత అభివృద్ధిని విస్తృతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సాగర్‌మాల' కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిం దన్నారు. ఈ కార్యక్రమంతో 504 ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి పరుగులు పెడుతోం దన్నారు. దీంతోపాటుగా రూ.3.57 లక్షల కోట్ల మౌలికవసతులు కూడా సమకూరు తున్నాయన్నారు. 2015-16 నుంచి 2019-20 వరకు కార్గో రవాణా విషయంలో విశాఖపట్టణం సాధించిన ప్రగతిని ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి 2020-21 ఆర్థిక సంవత్సరంలో కరోనా మహమ్మారి కారణంగా కాస్త ఇబ్బందులు తలెత్తాయని.. త్వరలోనే అన్నీ సర్దుకుని మళ్లీ విశాఖపట్టణం పోర్టు ప్రగతిపథాన పయనిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

కరోనా అనంతర కాలంలో పోర్టులు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నాయని ఆయన పేర్కొన్నారు.

కరోనా మహమ్మారితోపాటు టౌక్టే, యాస్ తుపానుల సమయంలో ప్రజలకు అత్యవ సరంగా ఆక్సిజన్ సరఫరా చేయడంలో పోర్టులు చేసిన కృషిని ఉపరాష్ట్రపతి ప్రత్యేకం గా అభినందించారు. విశాఖపట్టణం పోర్టులో సుస్థిరాభివృద్ధి కోసం ప్రపంచ స్థాయి మౌలికవసతుల కల్పన, పోర్టు ఆధారిత అభివృద్ధి, డిజిటైజేషన్ వ్యవస్థతోపాటు వివిధ పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం అభినంద నీయ మన్నారు. రానున్న రోజుల్లో ఈ పురోగతిని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, పోర్టు ట్రస్టు చైర్మన్ రామ మోహన్ రావు, డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే, సి.వి.వో. ప్రదీప్ కుమార్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## టీకాలు వేసుకోని వారిలో వేగంగా వ్యాప్తి

రూపాంతరం చెందే అవకాశముందని హెచ్చరించిన ఆయన.. వైరస్ వ్యాప్తిని నిరోధించడంతోనే కొత్త వేరియంట్లు పుట్టుకురాకుండా అడ్డుకోవచ్చని చెప్పారు. వ్యాప్తి వేగంలో ఆల్ఫా వేరియంట్ తర్వాత డెల్టానే ప్రమాదకర రకమని డబ్ల్యూహెచ్ఓ కొవిడ్-19 టెక్నికల్ హెడ్ డాక్టర్ మరియా వాన్ పేర్కొన్నారు. టీకాలు వేసుకోనివారికి ఈ వేరియంట్ ముప్పు అధికంగా ఉందని ఆమె హెచ్చరించారు. కొన్ని దేశాల్లో టీకా పంపిణీ వేగంగా సాగుతున్నప్పటికీ.. ఇంకా పూర్తి స్థాయిలో ప్రజలందరికీ వ్యాక్సిన్లు అందలేదని చెప్పారు.

కరోనా వేరియంట్ ఏదైనప్పటికీ.. దాని వ్యాప్తిని, తీవ్రతను తగ్గించడంలో వ్యాక్సిన్లు సమర్థంగా పనిచేస్తాయని తెలిపారు. అయితే కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని, ప్రజలంతా నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా, సురక్షితంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# 29న శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి పండుగ మహోత్సవం



సబ్బవరం : బీమండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ గ్రామ ప్రజలు ఇలవేల్పు శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి పండగ మహోత్సవం ఈ నెల 29 వ తేదీ మంగళ వారం వైభవంగా నిర్వహించ బడును అని ఆలయ కమిటీ నిర్వాహ కులు, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ దుర్గాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి విఘ్నేశ్వర పూజ, రక్షాబంధన్, మండపారాధన,హోమములు నిర్వహించ బడును 27వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మండప పూజ పునఃకార్య క్రమాలు, అమ్మవారికి నవ కలశ స్థాపన, అభిషేక పూజలు, కుంకుమార్చన, హోమములు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించ బడునని తెలిపారు. అలాగే 28వ తేదీ సోమవారం తొలి వేల్పు కార్యక్రమం నిర్వహించ బడును. 29వ తేదీ అమ్మవారి పండగ మహో త్సవం సందర్భంగా ఉద యం 5 గంటల నుండి అమ్మవారికి విశేష పూజలు, అభిషే కములు, నిర్వహించ బడును అని తెలిపారు. చుట్టుపక్క గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ తమ మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు సేకరిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించి, కరోనా నిబంధనలు పాటిస్తూ అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు

# గేట్‌లన్ని తెరిచిన పూర్ణామార్కెట్

## వ్యాపారులందరూ సద్వినియోగం చేసుకోవాలి



విశాఖపట్నం : 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అభ్యర్థన మేరకు పూర్ణామార్కెట్ గేట్ లు తెరవాలని గత 30 రోజుల నుంచి అభ్యర్థించగా మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో గౌరవ జివియంసి మేయర్‌కి గౌరవ జివియంసి కమిషనర్‌కి గౌరవ జెడ్‌సికి వినతిపత్రం అందజేశారు. వెంటనే సమస్య పరిష్క రించాలని, గేట్ లు అన్నీ తెరవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్న ప్రకారమే శనివారం ఉదయం 10గంటలకు మొత్తం అన్ని వైపులా గేట్ లు తెరిచారు. వ్యాపారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రావాడ రైతు భరోసా కేంద్రంలో

# విత్తనాలు పంపిణీ



పరవాడ : పరవాడ మండలము రావాడలో వ్యవసాయ కమిటి ఛైర్మన్ కావలి వెంకట అప్పలరాజు ఆధ్వర్యంలో విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కోన రామారావు, వైసీపీ మండల సోషల్ మీడియా ఇంఛార్జి పల్లా గోవింద్, వైసీపీ ఎంపిటీసి అభ్యర్థి బంధం నాగేశ్వరరావు, కావలిరాజు, వ్యవసాయ కమిటీ సభ్యులు కరగాని చంటి, దాసరి వెంకట రమణ, సారిపల్లి మహలక్ష్మినాయుడు, కొలగాని సాంబ, మాసవరపు రాజు, ఏఒ గౌతమి మరియు వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న సేవలో

## సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు



అచ్యుతాపురం : సింహాచలం వరహాలక్ష్మీ నరసింహస్వామిని సర్పంచ్ కూండ్రపు వి.కె. వెంకు నాయుడు దంపతులు శనివారం దర్శించుకున్నారు. ముందుగా తోడ పెద్దుకు కోనేరు వద్ద పూజలు నిర్వహించారు.

## కమ్యూనిటీ ప్రదేశాల్లో

# ఇంకుడు గుంతల నిర్మాణం

మాకవరపాలెం : నీటి సంరక్షణకు నీటి వినియోగం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నీటి గుంతలు ఏర్పాటు చేస్తున్నామని ఉపాధి పథకం ఈసి బాలాజీ తెలిపారు. తామరంలో జరుగుతున్న ఇంకుడు గుంతల పనులను ఆయన పరిశీలించారు. వజ్రగడ భీమబోయినపాలెంలో వర్మీ కంపోస్టు ఫిట్‌ల నిర్మాణాలు తనిఖీ చేశారు. తామరంలో రూ.2లక్షలతో నాలుగు ఇంకుడు గుంతలు, మిగిలిన రెండు గ్రామాల్లో రూ.లక్షా 50వేలతో కంపోస్టు పిట్‌లు నిర్మిస్తున్నామన్నారు.

## భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలను సుశిక్షితులు గా తీర్చిదిద్దుటకు ప్రశిక్షణ కార్యక్రమం ప్రారంభం




విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ, పార్టీ యొక్క నాయకులు కార్యకర్తలను సుశిక్షితులు గా తీర్చిదిద్దుటకు ప్రశిక్షణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలుపరుస్తున్నది. కరోనా కారణంగా ఈసారి ఈ ప్రశిక్షణ కార్యక్రమాన్ని ఆన్ లైన్ ద్వారా నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా విశాఖపట్నం జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయం కేంద్రంగా జూమ్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో విశాఖ పార్లమెంట్ జిల్లా వ్యాప్తంగా అనగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న బీజేపీ నాయకులు కార్యకర్తలకు ప్రశిక్షణ కార్య క్రమాన్ని నిర్వహించుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమం ప్రతి శనివారం జరగనుంది, ఒక్కొక్క శనివారం ఒక్కొక్క కాలాంశం తో ఈ శిక్షణా తరగతులు ఆరు శనివారాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం విశాఖపట్నం బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి లాంఛనంగా ప్రారంభించారు. శనివారం జరిగిన ప్రశిక్షణ తరగతుల్లో ముఖ్య వక్తగా బిజెపి సీనియర్ నాయకులు కె.ఎన్.పి.చక్రవర్తి పాల్గొని ఉపన్యసించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గడచిన 7 సంవత్సరాల లో సాధించిన ముఖ్యమైన మరియు సిద్ధాంత పరమైన విజయాల కోసం ఒక గంటా పదిహేను నిమిషాలు జిల్లా ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాజీ రాష్ట్ర అధ్యక్షులు కంభంపాటి హరిబాబు, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్, మాజీ శాసనసభ్యులు పి. విష్ణు కుమార్ రాజు, సీనియర్ నాయకులు కాశీ విశ్వనాథ రాజు, ప్రధాన కార్యదర్శి కెవిఎస్ఎన్.ప్రసాద్, ఉదయ్ పాల్గొనడం జరిగింది. ఆన్ లైన్ ద్వారా దాదాపు వందకు పైచిలుకు సభ్యులు హాజరవడం జరిగినది.

## తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు డివిజన్ కమిటీ వినతి పత్రం



భీమునిపట్నం. : దేశములో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సీఐటీయూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా సి ఐ టి యు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసారు. ఈ ధర్నాను ఉద్దేశించి సి ఐ టి యు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలు విద్యుత్ సవరణ చట్టం కార్మిక కోడ్స్ 4 రద్దు చేయాలని అన్నారు. కోవిడ్ కాలంలో ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి 7500 చెల్లించాలని కోవిడ్ వలన మరణించిన ప్రతి కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ ఉచితంగా వెయ్యాలని ,దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే విధంగా ప్రజల పైన రైతుల పైన భారాలు వేసే విధంగా కార్మికులను యాజమాన్యానికి బానిసలుగా మార్చే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను ప్రైవేటీకరణ చేసే విధంగా నిరుద్యోగ సమస్యలు పెంచే కూలీ రేట్లను దిగజార్చే విధంగా కుట్రతో కూడిన చట్టాలను తీసుకు వచ్చిందని చెప్పారు. వెంటనే నల్ల చట్టాన్ని రద్దు చేస్తూ విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేనియెడల తగు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో రవ్వ నర్సింగ రావు రాజు పోలి పిల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 30 నిరుపేద కుటుంబాలకు

# నిత్యావసరాలు, కూరగాయలు పంపిణీ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలం డౌనూరు పంచాయతీ నిమ్మలపాలెం గ్రామంలో 30 నిరుపేద కుటుంబాలకు మాస్కులు, నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అల్లూరి యువ గిరిజన సేవా సంఘం అధ్యక్షులు టి.మల్లేష్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే సేవా సంఘం ఉద్దేశ్యమన్నారు. అలాగే కరోనా థర్డ్‌వేవ్ గురించి జాగ్రత్తలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంఘ సభ్యులు సాగరి భాస్కర్, కూడా నాగరాజు, టి.యువరాజ్, వాలంటీర్ ఎ.నూకరాజు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవన నిర్మాణాలను వేగవంతం చేయండి

## పంచాయతీరాజ్‌శాఖ ఇంజనీరింగ్ అధికారి ప్రసాద్



పనులను పరిశీలిస్తున్న దృశ్యం

గొలుగొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారి ప్రసాద్ తెలిపారు. శనివారం ఏఎల్‌పురం గ్రామ సచివాలయ భవనం నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాలు, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన భవనాలు, వ్యవసాయశాఖ సంబంధించిన భవనాల నిర్మాణ పనులను త్వరగా వేగవంతం చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం ద్వారా

# విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం



గాజువాక : పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని 65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అన్నారు. వార్డులోని బాపూజీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ఒక్కో విద్యార్థికి నాలుగున్నర కేజీల కంది పప్పును శనివారం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నరసింహ పాత్రుడు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్య మంత్రి జగన్ గోరుముద్ద కార్యక్రమాన్ని అమలు చేశారని, కరోనా కష్ట కాలంలో కూడా ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేసి పారదర్శక పాల నకు నిదర్శనంగా నిలిచారని కొనియాడారు.

కార్యక్రమంలో నాయకులు లోకనాథం, మంగు నాయుడు, సన్యాసి నాయుడు,చంటి రాజు, వర్మ, ఆదిరెడ్డి సురేష్, ఎల్.వి.రమణ, రామ కృష్ణ,పెంద్ర రాజు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి జోన్ 1వ వార్డులో

# వాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్

భీమునిపట్నం : జీవీఎంసీ భీమిలి జోన్ 1వ వార్డులో వాక్సినేషన్ ప్రత్యేక డ్రైవ్ రెండు సందర్భంగా. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై, యస్, జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు తో రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు ప్రకారం జీవీఎంసీ 1వ వార్డు లో కార్పొరేటర్ అక్కరమాని పద్మావతి రాము నాయుడు ఆధ్వర్యంలో పాత 2,3,4,8,9,వార్డు ల కు సంబంధించిన తగరపువలస సచివాలయల లో 0నుండి 5సం''ల. పిల్లలు కలిగిన తల్లులకు మరియు 45సం'' వయసు పై బడిన ఆడ, మగ వారికి మొదటి డోస్ మరియు రెండవ డోస్ వేక్సిన్ వేసారు. అంతే కాకుండా జీవీఎంసీ 1వ వార్డులో ప్రజలు కు అందుబాటులో వాక్సినేషన్ సెంటర్ పెట్టి వాక్సినేషన్ వేయడం జరుగుతుందనీ అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్, ఎస్, సి, సెల్ ప్రెసిడెంట్ పందిరి విజయ్, సీనియర్ నాయకులు ఉప్పాడ నాగేశ్వరరావు, అక్కరమాని చినబాబు, గండ్రేటి ఈశ్రరావు, కొప్పల కృష్ణ, తమ్మిన అశోక్, విజయ సారథి,లెంక రమేష్, గిడుతూరి మురళి, తదితర నాయకులు కార్యకర్తలు సచివాలయం సిబ్బంది ఆశావర్కర్లు.పాల్గొన్నారు.



# గుమ్మకోట గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలి

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాలరావు






అనంతగిరి : గుమ్మకోట గురుకులం పాఠశాల లో 5వ తరగతి క్లాస్ లో 80.. ఖాళీలు, మరియు 6వతరగతి క్లాస్ లో 40.. ఖాళీలు కు దరఖాస్తు చేసుకోవాలని....

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వేణు గోపాల్ రావు తెలిపారు. దరఖాస్తులను www. aptwgurukulam. అప్. గవర్న మెంట్. ఇన్. సైట్ ద్వారా...

ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## సమాజ శ్రేయస్సుకే విజ్ఞానం

మనం 21వ శతాబ్ది ముంగిట ఉన్నాం. ఇంతకాలం మనం సాధించిందేమిటి, సాధించవలసిందేమిటనేది సమీక్షించు కోవాలి. అనేక అయోమయాలు, అనిశ్చితుల మధ్య భవిష్యత్తు ఎలా ఉంటుందనే ఊహల మధ్య మనం కొత్త శతాబ్దిలోకి అడుగుపెడుతున్నాం. మన ముందున్న అవకాశాలేమిటనేది పరిశీలిద్దాం. కొత్త శతాబ్దాన్ని మన ఆకాంక్షలు తీర్చేదిగా మలచుకుందాం. అనేక సంక్షోభాల మధ్య మనకు ఆశలు కనిపిస్తున్నాయి. ఒక ఉజ్వల భవిష్యత్తులోకి మనం అడుగుపెట్టవలసి ఉన్నది. మన వెనుక ఎంత అనిశ్చిత చరిత్ర ఉన్నప్పటికీ మనం కలవరపడవలసిందేమీ లేదు. ప్రస్తుత శతాబ్దంలో ఆశ్చర్యకరమైన రీతిలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

విద్య మానవుడి ప్రాథమిక హక్కు. అందరికీ సమాన అవకాశాలు లభించినప్పుడే ఈ హక్కు అర్ధవంతమవుతుంది. సార్వత్రిక ప్రాథమిక విద్య, వయోజన విద్య అనే లక్ష్యాలు ఎంతో కాలంగా ఉన్నాయి. దేశాభివృద్ధి సాధించాలంటే ఈ లక్ష్యాలు నెరవేరాలి. వాస్తవానికి ఎంతో అభివృద్ధి చెందిన వారమని భావించే వారికన్నా పల్లెటూరి వారు తమ మూలాలతో ఎక్కువ అనుబంధం కలిగి ఉంటారు. వారు సంప్రదాయంలో ఒక భాగంగా ఉంటారు. మతం, సంస్కృతి అనేది కొందరి కుట్రలలో సాధనంగా మారినప్పుడు అవి విభజించేవిగా కనిపిస్తాయి. కానీ, సంస్కృతీ మతం అనేవి మనిషికి ఉపశమన కారకాలు. మనలను సామాజిక వాస్తవికతకు దగ్గరగా చేరుస్తాయి. రాజకీయాలు శాస్త్ర, సాంకేతికాభివృద్ధి, సామాజిక, ఆర్థిక, పునర్నిర్మాణం, అతివేగంగా సాగుతున్నాయి. నిన్నటి ప్రశ్నలు నేడు సత్యాలుగా కనిపిస్తున్నాయి. నేటి సత్యాలు రేపటి ప్రశ్నలుగా మారవ చ్చు. మనం ఎదుర్కొంటున్న అయోమయం మరింత లోతైనది. అయినా ఆ అయోమయాలు మన ల్ని ముంచెత్తకుండా జాగ్రత్తపడాలి. అదే మనం ఎదుర్కొంటున్న మౌలిక సవాలు. అనేక అనిశ్చితుల మధ్య మనం, శాశ్వత విలువల కోసం అన్వేషించాలి. భవిష్యత్తులో ప్రయాణించడానికి ఒక కొత్త వంతెన నిర్మించేందుకు అవసరమయ్యే భావాలను, పోకడలను, వ్యవస్థలను మనం ఎంచుకోగలగాలి. ప్రతి ఒక్క టి సాపేక్షమైనదనేది అంగీకరించినప్పటికీ మన అనుభవాలు, విజ్ఞానాలను ప్రాతిపదికగా చేసుకోవలసిందే.

మనం గతంలోకి తొంగి చూస్తే మానవాళి ఎంతో ప్రగతి సాధించిందనేది అర్థమవుతుంది. అయితే మన భవిష్యత్తు భద్రంగా, నాణ్యమైనదిగా ఉండాలంటే మనం ఆ దిశగా ఆరంభంలోనే ఉన్నాము. వెయ్యేండ్లకు పైగా మన పూర్వీకులు మన జీవనాన్ని సులభతరం చేయడానికి ఎంతో కృషిచేశారు. భవిష్యత్ తరాల కోసం ఎంతో ఆలోచించారు. సంచారాలు నిలిపివేసి, స్థిరజీవనం మొదలు పెట్టారు. వ్యవసాయాన్ని ప్రారంభించారు. నాగలి తయారుచేసి, కొత్త భవిష్యత్తును ఇచ్చారు. ఒక్కొక్క కచ్చు పేర్చుకుంటూ మనకు నివాసాలు కల్పించారు. ఆ క్రమంలోనే మనం భూ మాత దగ్గర మొదలై ఆకాశహర్మ్యాలను నిర్మించుకున్నాం. మనం చక్రాన్ని కనిపెట్టాం. దానిపై కొత్త ప్రపంచంలోకి ప్రయాణించాం. రాయడం నేర్చుకున్నాం. విశ్వంలోకి తొంగిచూశాం. రాతను కనిపెట్టడానికి ముందే ఎంతో విజ్ఞానాన్ని సంపాదించుకున్నాం. శాస్త్ర, సాంకేతికరంగంలో విజయాలు సామాజిక ప్రగతికి దారితీశాయి. ఈ క్రమంలో విధ్వంసం చేసే శక్తిని కూడా మానవుడు సమకూర్చుకున్నాడు. దీనితో సామాజిక లక్ష్యం నుంచి మానవుడు దూరంగా జరిగాడు. అయినప్పటికీ విజ్ఞానం, వికాసానికి దారితీసింది. జీవన నాణ్యత పెరిగింది. శాస్త్ర, సాంకేతికత ప్రపంచాన్ని దగ్గరగా కుదింపజేసింది. మనం కోరుకుంటే ప్రపంచమంతా ఒక కుటుంబంగా మారిపోగలదు.

వ్యక్తి సమాజం నుంచి ఎంత దూరంగా జరిగితే శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం అంతగా పక్కదారి పట్టిపోతుంది. సమాజ శ్రేయస్సు కేంద్రంగా విజ్ఞానశాస్త్రం ఉండలేదు. విజ్ఞాన శాస్త్రం తన స్వార్థం కోసమే అని మనిషి భావిస్తే ఇక సమాజం అనేది లెక్కలోకి రాదు. అది దురదృష్టకరమైన పరిస్థితి. అపరిమిత శక్తి గల విజ్ఞానశాస్త్రాన్ని సమాజ శ్రేయస్సు కోసం మనం వినియోగించుకోలేకపోతే క్షమార్హం కాదు.

విజ్ఞానం సమాజ శ్రేయస్సు అనే లక్ష్యం నుంచి విడివడిపోవడమే పెద్ద ప్రమాదం. ఆయుధ పోటీ ఇందుకు ఉదాహరణ. విజ్ఞానశాస్త్రమే ఈ పోటీకి మూలం. ఇది క్రమంగా స్మార్ట్ బాంబులు, ఇంటెలిజెంట్ బాంబులు తయారుచేసే స్థితికి దిగజారింది. కొత్తకొత్త ఆయుధాల తయారీ ఒక పోటీగా మారింది.

# ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలి

**- పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వార్డుల్లో పారిశుధ్య వారోత్సవాలు**

**- స్వచ్ఛ పలాసకు చేయూత కావాలి**

**- రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**



పలాస : ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే పరిశరాలు శుభ్రంగా ఉండాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 29,30,31 వార్డుల్లో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా వీదుల్లో ఉన్న పరిస్థితులు చూసి అధికారులకు పలు సూచనలు చేశారు. వార్డుల్లో ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంటిలో వేస్ట్ గా ఉన్న చెత్తను వీదుల్లో వేసేయకుండా అధికారులు సూచించిన చెత్త డబ్బాల్లో చెత్త వేయాలని ప్రజలను కోరారు. మన ఆరోగ్యానికి మనమే మొదటి బాధ్యత తీసుకుని మెలగాలని అన్నారు. ప్రతి పౌరుడు పారిశుధ్యంపై ప్రధాన లక్ష్యంతో పని చేయాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా వేయడం వలన ఎంతో ఉపయోగం ఉంటుందని తెలిపారు. వీదుల్లో డ్రైనేజిలు పరిస్థితి చూసి మున్సిపల్ శానిటరి వర్కర్లకు పలు సూచనలు చేశారు. అలాగే మంచి నీటి బావుల్లో కోరినేషన్ చేయాలని మున్సిపల్ సిబ్బందిని కోరారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ స్వచ్ఛ మున్సిపాలిటీగా ఉండేలా చూడాలని నిరంతరం పారిశుధ్యం పై యుద్ధం చేస్తూ ముందుకు పోవాలని అన్నారు. రాబోవు కాలమంతా వర్షాకాలం కాబట్టి ప్రజలంతా తమ వీధుల్లో చెత్తా చెదారం లేకుండా చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. వార్డుల్లో వాలెంటీర్లు పారిశుధ్య పనులపై పర్యావేక్షణ చేయడం సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ సంపూర్ణ పారిశుధ్యానికి దోహదపడాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త విదానంపై మున్సిపల్ శానిటరీ సిబ్బంది నిరంతరం ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. వీదుల్లో చెత్తాచెదారం విచ్చల విడిగా పడితే వాటి నుండి దోమలు, ఈగలు ఎక్కువ అయ్యి పలు రోగాలకు కారణాలుగా మారుతాయని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే ప్రతి వ్యక్తి స్వచ్ఛందంగా పారిశుద్ధ్యం వైపు ఆలోచన చేయాలని అప్పుడే స్వచ్ఛ పలాస సాద్యం అని అన్నారు. 27,28,29 వార్డుల్లో అభివృద్ధి పనులకు 73.65 లక్షల రూపాలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఒక రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, డ్రైనేజి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఫవర్ బోర్లు మూడు వేయించడానికి 10.25 లక్షల రూపాయలు, జి.టి.ఎస్ కోసం 40 లక్షల రూపాయలు కేటాయించగా ఇతర మౌలిక సదుపాయాలు కల్పన కోసం 8.40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు , మున్సిపల్ వైస్ చైర్మన్ బోర క్రిష్ణారావు ( బుజ్జి), మున్సిపల్ కమిషనర్ టి. రాజేంద్రబాబు, వార్డు ప్రతినిధులు బోనెల రాము,కొవ్వూరు వినోధ్,తూముల శ్రీను,ఏ.యం.సి చైర్మన్ పి.వి.సతీష్,బడగల బల్లయ్య, మెప్మా పీడి,మెప్మా టి.యం.సి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,శానిటేషన్ డి.ఈ, కౌన్సిలర్లు, సచివాలయం అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



నరసన్నపేట లో స్థానిక ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ప్లాస్టిక్ టబ్బులు, జగ్గులు ఇతర సమన్లు మరియు రాజుల చెరువుగట్టు మీద ఉన్న ప్రతీ కుటుంబానికి దోమతెరలు పంపిణీ చేసిన మన సర్పంచ్ బురల్లి శంకర్. కార్యక్రమంలో పంచాయితీ కార్యనిర్వహణ అధికారి కింతలి మోహన్ బాబు మరియు వార్డ్ సభ్యులు కోరాడ.చంద్రభుషన గుప్త, పొట్నూరు కృష్ణప్రసాద్, నేతింటి సింహాచలం, బోయిన బాలకృష్ణ, పతివడ గిరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాధవిని మర్యాదపూర్వకంగా కలిసిన కొయ్యూరు నూతన స్వామినాయుడు



కొయ్యూరు : కొయ్యూరు సిఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన స్వామినాయుడు అరకు ఎంపి గొడ్డేటి మాధవిని మర్యాద పూర్వకంగా కలిశారు. కేడిపేటలోని వారి స్వగృహంలో ఎంపిని కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భర్త, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ పాల్గొన్నారు.

# కవి సమయం

## సర్వశ్య శరణాగతి

మనసా, వాచా కర్మణా, ఆత్మ శరణాగతి భావంతో
త్రికరణ శుద్ధిగా పరమాత్మ శరణ్యమే
ఆనందమయ జీవితానికి సోపానం
పిపీలికాది పర్యంతం సకల
చరా చర సృష్టికి అభయ హస్త మందించి
కష్టాల కడలి నుండి తప్పించి
శోకతృప్త హృదయాలకు స్వాంతన నందించే
పరమాత్మ కరుణా రస విధానం అపూర్వం
పరమాత్మ నీడలో సాగుతూ
పరమాత్మ పై సమస్త భారము వుంచి
మర్కట కిశోర, భ్రమర కీటక
మార్జాల కిశోర న్యాయాలే భక్తి మార్గంలో
అనుసరించవలసిన విధానాలుగా నిర్వచనం
మనల్ని పరికరములుగా భావించి
సమస్త కర్మ ఫలములను పరమాత్మకు
అర్పించడమే సిసలైన సాధన

...కవిత రచన :
సి . ప్రతాప్

# పంచాంగం


మాసం : జ్యేష్ఠ; తిథి : తదియ రా.6.52; శ్రవణం రా.తె.4.50; వ.ఉ.9.23ల 10.56.

**ఆదివారం 27-06-2021**

**మేషం** : భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది. **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిధునం** :విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, మీ పాత సమస్యలు పరిష్కార దిశగా సాగు తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించ వలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెరవేరుతుంది. రిప్రజెంటేటివ్‌లు, కొబ్బరి పండ్లు, పూలు కూరగాయలు, చిరు వ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొం టారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో పోటీతత్వం ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. హోటల్, కేటరింగ్ రంగాలవారికి లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. మీ కళత్ర ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగస్తులు విలువైన కానుకలు అందించి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్త్రీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవించలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరు లతో ఏకీభవించలేకపోతారు. పెద్దలను ప్రముఖులను కలుసుకుని వారికి బహు మతులు అందజేస్తారు. బ్యాంకు పనుల్లో ఏకాగ్రత వహించండి. **మకరం** : చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. రాజకీయనాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. **కుంభం** :నూతన ప్రదేశ సందర్శనలు ఉల్లాసాన్నిస్తాయి. సాహసకృత్యాలకు, వాదోపవాదాలకు ఇది సమయం కాదని గమనించండి. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతావరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. **మీనం** : వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి.

# సంపదలను ప్రసాదించే శివుడు

సంకీర్తన



జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడిలేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమశివుడిని పూజించడం వలన ఫలితం ఉంటుందని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. సోమవారం పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరుతాయని ఆధ్యాత్మిక గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

## ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని .. సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంధాలు చెబుతున్నాయి. అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి. అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలి - ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

## పాడేరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా..




పాడేరు : దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు పాడేరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ అధ్వర్యం లో ధర్నా నిర్వహించి ఉప తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని సమర్పించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 3 వ్యవసాయ చట్టాలు రద్దు చేయాలని, కార్మికులు కి నష్టం కలిగించే 4 లేబరుకోడ్ లు రద్దు చేయాలని, ప్రజాస్వామ్యంలో ప్రశించే వారిని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా అణిచివేస్తున్నది. దేశద్రోహం కేసులు పెడుతుంది. దేశ సంపదను కొర్పొరేట్ కంపెనీలు కి కట్టబెడుతున్నది. పెట్రోల్ డీజల్ గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి కరోన కాలంలో పేదలు మరింతగా పేదలుగా మారారు. కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో టీకాలు అందించలేదు.

గతంలో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించి నట్లు నేడు బీజేపీ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ విదిస్తుంది. ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశించే వారిని దేశ ద్రోహులు గా చిత్రీకరణ చేసి జైలులో పెడుతుంది. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరుగుతుంటే కొర్పొరేట్ కంపెనీలు యజమానులు వేలకోట్ల రూపాయలు సంపాది స్తున్నారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్.శంకరరావు, మండల కార్యదర్శి సుందరరావు, వి.భాగ్యలక్ష్మి, సూరిబాబు, కొండలరావు, అంబికా, మంగమ్మ, మాలిబాబు, చిన్నారి ఆధ్వర్యంలో జరిగింది.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి సుందరపు చేయూత

## రూ.5000 అందజేసి మానవత్వం చాటుకున్న శ్రీను




పరవాడ : శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ పాసింజర్ ఆటో యూనియన్ సభ్యుడైన శోంఠ్యాం సూరిబాబు కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాదపడుతున్న సంగతి తెలుసుకొని ఆయన కుటుం బానికి సహాయం చేయాలని స వైసిపిజిల్లా యవజన విబాగం ఆద్యక్షుడు యూత్ లీడర్ మరియు మాతృమూర్తి కన స్ట్రక్సన్ సుంద రపు శ్రీను నడుం బిగించారు.

అయనకు శనివారము ఉద యం పది గంటలుకు నిత్యావసర వస్తువులు మరియు రూ.5000లు అందజేసి నిరుపేద పట్ల మానవత్వం చాటుకున్నారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడతున్న వ్యక్తి సహాయం చేసి అయన పట్ల అపద్భాందవుడుగా నిలిచిన సుందరపు శ్రీనుకు ఆటోస్టాండ్ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం కు అధిక ప్రాధాన్యత నిచ్చి

# నిధులు అధికముగా మంజూరు చేస్తుంది

## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ



పాడేరు : రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్యం కు అధిక ప్రాధాన్యత నిచ్చి నిధులు అధికముగా మంజూరు చేస్తున్నట్లు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల కృష్ణ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం అధిక నిధులు ఖర్చు పెడుతున్నట్లు పిఓ తెలిపారు. గిరిజనుల కు వైద్య సేవలు సకాలంలో అందించాలని ,ఏ ఒక్కరికీ వైద్యం అందలేదని తమకు ఫిర్యాదు అందకూడదని పిఓ స్పష్టం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో కి వైద్య సిబ్బందిని పంపించి మలేరియా,డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా నిత్యం పర్యవేక్షణలో వుండాలని ఆయన తెలిపారు. రాబోయేది వర్షాకాలం జాగ్రత్త వహించాలని ప్రతీ గ్రామానికి వెళ్లి స్ప్రేయింగ్ చేయించాలని మలేరియా అధికారులను ఆదేశించారు. అంతకు ముందు పిఓ ఆసుపత్రి లో ఉన్న పరిక రాలు, మందులు వున్న గదులను పరిశీ లించి వాటి వివరాలు అడిగి తెలుసు కున్నారు. వార్డులో వున్న రోగులను పరార్శించి ఏఏవ్యాధులకొరకు వైద్యం తీసుకుంటున్నారో పేషంట్లను అడగి తెలుసుకున్నారు.అక్కడ విధులకు హాజరైన వైద్యులతో మాట్లాడి విధులలో నిర్లక్ష్యం చేయకూడదని వైద్యసేవలు సకాలంలో అందించాలని ప్రజలు వైద్య నిమిత్తం ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఈరోజు ఎంత మంది విధులకు హాజరయ్యారో వివరాలు తెలుసుకున్నారు.

**ఆసుపత్రిలో 8 మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు**

విధులకు హాజరు కాని 3 ముగ్గురు వైద్యులకు , ఔషధ నిలువలు వివరాలను నమోదు చేయనందుకు ,ముగ్గురు ఫార్మాసిస్టులకు ,జనన మరణ ధృవీకరణ పత్రాలను జారీచేయు ఇద్దరు సిబ్బంది కి జనన పత్రాన్ని అందజేయడం లో అలక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. పిఓ వెంట అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లీలాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణా రావు పాల్గొన్నారు.



## నూతనంగా భాద్యతలు చెప్పటిన జోన్-4 జోనల్ కమిషనర్ రమణకు శుభాకాంక్షలు



విశాఖపట్నం : నూతనంగా భాద్యతలు చెప్పటిన జోన్ - 4 జోనల్ కమిషనర్ రమణ ని గ్రామ/వార్డ్ సచివాలయ ఎంప్లాయ్స్ ఫెడరేషన్(138/2020) తరుపున శనివారం కలిసి శుభాభినందనలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ -4 సూపర్నెంట్ బ్రాబు రావు మరియు గ్రామ/వార్డ్ సచివాలయ ఎంప్లాయ్స్ ఫెడరేషన్(138/2020) (జిల్లా ప్రెసిడెంట్) పీజె.గణేష్ కుమార్ పీ.వి.కిరణ్ కుమార్(వైస్ ప్రెసిడెంట్), వెంకట్(జనరల్ సెక్రటరీ), జి.శ్యామల రావు(జాయింట్ సెక్రటరీ), ఇ పవన్ కుమార్(జిల్లా కోఆర్డినేటర్) శ్రీలక్ష్మి(జిల్లా కోఆర్డినేటర్), లిఖిత, గీతా, అశోక్, శ్రీను, జయప్రకాష్, నాగేశ్వరరావు, సుగుణ,రాజు, షాహిద్ భారతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము



సబ్బవరం : మండలంలో మేజర్ పంచాయతీ లో భాగమైన ఆదిరెడ్డిపాలెం గ్రామంలో చెరువు దగ్గర 21 లక్షల 80 వేల రూపాయల నిధులతో రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అలాగే ఆదిరెడ్డిపాలెం గ్రామ ప్రజలు త్రాగు నీటి కోసం మెగాద్రి ప్రాజెక్ట్ నీటిని 6 లక్షల 40 వేల నిధులతో పైప్ లైన్ కోసం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము మాట్లాడుతూ ఆదిరెడ్డిపాలెం గ్రామానికి సురక్షితమైన నీటిని అందిచడానికి పైపు లైనుకి శంకుస్థాపన చేశామని ఇంతవరకు సరఫరా అవుతున్న నీరు చాలక గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే అధీప్‌రాజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొటాన కోటయ్య, బైలపూడి దేముడు, బండారు దేముడు, గొంప దేముడు, మడ్డు సూర్యనారాయణ, బైలపూడి సత్యం, కొటాన ఫణీంద్ర, కె.వెంకి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కాలేజిలో జాబ్ మేళా



భీమునిపట్నం : తగరపువలస అవంతీ ఇంజినీరింగ్ కాలేజి మరియు అంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో ఏషియన్ పెయింట్స్ సంస్థ కు జరిగిన ప్రాంగణ ఎంపిక లకు బారీ స్పందన లభిం చింది. శనివారం నిర్వహించిన ఈ ఎంపికకు సుమారు 2500 మంది డిప్లొమా చేసిన నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోగా కరోనా ను ద్రుష్టి లోపెట్టుకొని రిజిస్టర్ చేసుకున్న వారికి ఈ మెయిల్ కు ఆన్లైన్ పరీక్ష కు సంబందించి న లింకు ను పంపించి నట్టు తెలియజేసారు.ఇంటిలో పరీక్ష రాసే అవకాశం లేనివారు అవంతి కాలేజీ కి వచ్చి రసూ కోవడానికి అవకాశం కల్పించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఎన్ వి గణేష్ తెలిపారు.సుమారు ఎనిమిది వందల మంది కళాశాల కు వచ్చి రాసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎ చంద్ర శేఖర్ ,మరియు ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



***పూర్ణమార్కెట్ కి ఆనుకొని ఉన్న ఇరువైపుల బారికేడ్లుని, అలాగే మార్కెట్ సంబంధించిన గేట్లుని శనివారం జీవీఎంసీ జోన్ - 4 జోనల్ కమిషనర్ బీవీ, రమణ ఆధ్వర్యంలో, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు, అలుపన కనకరెడ్డి సమక్షంలో గేట్లుని తొలగించడం జరిగినది.ఈ యొక్క విషయం పై పూర్ణ మార్కెట్ వ్యాపారస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు. వార్డు అధ్యక్షుడు కనకరెడ్డి మున్సిపల్ కమిషనర్ ని,నగర మేయర్ లను పూర్ణ మార్కెట్ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం ద్వారా తక్షణమే జివిఎంసి అధికారులు స్పందించినందుకు కనకరెడ్డి పూర్ణ మార్కెట్ వ్యాపారస్తులు అందరి తరుపున ముందుగా దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ కి, మున్సిపల్ కమిషనర్ సృజన, నగర మేయర్, గొలగాని వెంకట హరి కుమార్ కి, వన్ టౌన్ పోలీస్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా కనకరెడ్డి.***

# మత్తు పదార్థాల అక్రమ రవాణ ను అరికట్టాలి



ములగాడ: మత్తు పదారాలు , మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ను ఆరికట్టడానికి ప్రభుత్వం కృషి చెయ్యాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి. యస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో అంతర్జాతీయ మత్తు పదార్ధాలు మాదక ద్రవ్యాల అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ... యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల యువత జీవితం చిత్తు అవుతుందని హెచ్చరించారు. శరీరక- మనసిక అనారోగ్యం సంభవిస్తోందని, అది అత్యచారాలు, ప్రమాదాలకు మార్గం అవుతోందని సూచించారు. యువ శక్తిని నిర్వీర్యం చేస్తున్న మత్తు పదార్థాల అక్రమ రవాణా ను తక్షణమే ఆపాలని అన్నారు. రెవెన్యూ విభాగం, పోలీసు విభాగం, రోడ్డు రవాణా వ్యవస్థ మత్తు పదార్థాలు అక్రమ రవాణా ను నిరోధించడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. సమావేశానికి డిగ్రీ కళాశాల జాతీయ సేం పదకం యూనిట్-2 అధికారి వై అనసూయ దేవి అధ్యక్షత వహించి 'యువత - మత్తు పదారాలు - డీ ఎడిక్షన్ సెంటర్స్'అనే అంశం పై ప్రసంగించారు. యూనిట్ -3 ప్రోగ్రాం అధికారిణి వి.అంజలీదేవి మత్తు పదార్థాల వల్ల వచ్చే అనార్ధలను సవివరంగా తెలియజేశారు. సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ఎన్‌యస్‌యస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఎ.సంధ్యరాణి 'ఒత్తిడి అధిగమించే మార్గాలు -యోగా' అనే అంశం పైన, యునిట్-2 ప్రోగ్రాం అధికారిణి నదియా 'డ్రగ్స్ తీసుకొన్న వారి మానసిక స్థితిగతులు" పైన ప్రసంగించారు. సమావేశంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సంఘ సేవకులు ఉడతా రామారావు ఫ్రంట్ లైన్ వారియర్స్ వలంటీర్లకు, స్థానికులకు, ప్రోగ్రాం అధికారులకు మాస్కలను పంపిణీ చేశారు. ఆదర్శవంతమైన సమాజ సేవ చేస్తున్న రామారావును భాగ్యలక్ష్మి బహుమతితో సత్కరించారు. మంచి కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అందరిని అభినం దించారు. ఈ కార్యక్రమంలో పీర్ లీడర్లు జాతీయ సేవా పథక వలంటీర్లు పాల్గొన్నారు.

### ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసేతరుల అక్రమ నిర్మాణాలను, బోగస్ కుల ధృవీకరణ పత్రాల పై

## తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి

### పాడేరు ఐటిడిఏ పిఓకి వినతి. : ఆదివాసి జేఏసీ



పాడేరు : పాడేరు రెవెన్యూ డివిజన్ 11 మండలాల షెడ్యూల్స్ ప్రాంతం పరిధిలో ఆదివాసేతరులు (నాన్ ట్రైబల్స్) అక్రమంగా చేపట్టిన నిర్మాణాలు మరియు బోగస్ కుల ధ్రువీకరణ పత్రాల పై సత్వర విచారణ చేపట్టాలని ఆదివాసి జేఏసి నాయకులు పాడేరు ఐటిడిఏ పిఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర, జేసీ సలహాదారులు సోనియా గంగరాజు కో-కన్వీనర్ లు కూడా రాధాకృష్ణ, జావ్వది సూర్య నారాయణ, సుమన్ బూడిదె వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్డ్ 2. 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం.భారత రాజ్యాంగం ద్వారా ఆదివాసులకు కల్పించబడిన హక్కులు పరిరక్షించుకోవడానికి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల సంక్షేమం గురించి పని చేస్తున్న 34 ఆదివాసి విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ( ఏ పీ ఏ జేఏసీ) గా ఏర్పడి పని చేస్తున్నాము. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (ఏపీ ఏ జేఏసీ) ఏర్పడి గత ఏడాదిన్నర కాలంగా విశాఖ ఏజెన్సీ 11 మండలాల పరిధిలో సూచికలో పేర్కొన బడిన ఐదవ షెడ్యూల్ మరియు 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం నిబంధనలకు అతిక్రమించి ఆదివాసేతరులు (నాన్ ట్రైబల్స్) చేపట్టిన అక్రమ కట్టడాలు మరియు బోగస్ కుల దృవీకరణ పత్రాలు పొందిన వారిపై పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ డి సి వారికీ, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి, పాడేరు సబ్ కలెక్టర్ వారికి, మండలాల పరిధిలో సంబంధిత తాసిల్దార్లకు వందలాది ఫిర్యాదులు సమర్పించియున్నాము. జేఏసి చేసిన ఫిర్యాదులపై ఇంతవరకు విచారణ గాని చర్యలు గాని చేపట్టలేదు. ఇచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం విచారణలు జరిపి చర్యలు చేపట్టకపోవడం వలన ఆదివాసేతరుల వలసలు పెరిగిపోయి చట్టవ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలకు పాల్పడుతూ దొడ్డిదారిన దొంగ కులాదృవికరణ పొందుతూ హక్కులు హరిస్తున్నారు. అంతేకాకుండా ఆదివాసీ నిరుద్యోగులకు దక్కవలసిన ఉద్యోగా, ఉపాధి అవాశాలు కబ్జా చేస్తున్నారు. మా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం కారణంగా పై సమస్యలు కనీసస్థాయిలో కుడా పరిష్కారం కాకపోగా, ఆ సమస్యలు మరింత పెరిగిపోవడానికి దోహద పడుతుంది.ప్రభుత్వం ఇలాగే ఉదాసీనంగా వ్యవహరిస్తుపోతే భవిష్యత్ లో ఆదివాసీలు తమ హక్కులు మరింతగా కోల్పోయి తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందనీ తెలియజేస్తున్నాము. కావున ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ( ఏ పీ ఏ జేఏసీ) ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకొని, ఆదివాసులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడాలని కోరుచున్నాము. అలాగే అక్రమ కట్టడాలు, బోగస్ కుల ధ్రువీకరణ పత్రాలు పొందిన వారిపై సత్వర చర్యలు తీసుకోనియెడల ప్రభుత్వ చర్యలకు నిరసనగా ఆందోళనలు చేయవలసి ఉంటుందని వారు అన్నారు.

### ఘనంగా ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబిఇఏ)

## 75 వ ఆవిర్భావ దినోత్సవ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు




విశాఖపట్నం : ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐబిఇఏ) 75 వ ఆవిర్భావ దినోత్సవం ప్లాటినం జూబ్లీ ఉత్సవాల సందర్భంగా శనివారం ఫెడరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అనుబంధం ఆధ్వర్యంలో గ్రేటర్ విశాఖ 28వ వార్డు రామనగర్లో జీవీఎంసీ పారిశుధ్య కార్మికులకు మరియు రామనగర్ బజార్లో చిరు వ్యాపారులకు హ్యాండ్ మాస్కులు గ్లౌజులు, శానిటైజర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫెడరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ విశాఖ రీజనల్ కార్యదర్శి బి.రవి మాట్లా డుతూ భారతదేశ వ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగుల హక్కులు సమస్యల పరిష్కారం కోసం మరియు బ్యాంకింగ్ రంగం అభివృద్ధి కోసం అవిశ్రాంత పోరాటం కృషి చేస్తున్న ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏఐబిఈఏ ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా సామాజిక సేవా కార్య క్రమంలో మా వంతు కర్తవ్యంగా భావిస్తూ ఈ ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది అని దేశాన్ని ప్రజా జీవనాన్ని అతలాకుతలం చేస్తున్న మానవాళి మనుగడకే ప్రమాదకరంగా ఉన్న కరోనా మహమ్మారి నుండి ప్రజలు రక్షణ కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శివ, కాంతు మాధవి అపర్ణ, గులాబ్, జానీ, నారాయణమ్మ ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు పడాల రమణ, జీవీఎంసి ఎంప్లాయిస్ యూని యన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సత్య నారాయణ వార్డ్ మేస్త్రీ అప్పలరాజు, బి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ వెంకట రమణని సత్కరించిన వైసీపీ నాయకులు



భీమునిపట్నం : జీవిఎంసి భీమిలి జోనల్ కార్యాలయం కి కొత్త గా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమీషనర్ ఎస్.వెంకట రమణ ని భీమిలి జీవీఎంసీ 3 వ వార్డు వై ఎస్ ఆర్సిపి నాయకులు మైలపల్లి షణ్ముఖ రావు ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ ఎస్ వెంకట రమణ ని కలిసి దుశ్శాలువ తో పూల బొకేలు ఇచ్చి సత్కరించారు.

అలాగే రెండవ వార్డ్ వైసిపి నాయకులు కొత్త గా బాధ్యతలు స్వీకరిం చినటువంటి జోనల్ కమీషనర్ వెంకట రమణ ని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే 2వ వార్డులో చిల్ల పేట, నమ్మి వాని పేట, సంతపేట, సంగివలస, వలందపేట గ్రామాల్లో పలు ముఖ్యమైన సమస్యలను కమిషనర్ తెలిజేశారు. అనంతరం కమిషనర్ కి పూల బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయ కులు చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్ , శిల్లా వంశీ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లిపిల్లి నర్సింగరావు, బీసీ సెల్ అధ్యక్షులు వాసుపల్లి కొండబాబు, పి.ఎం.ఎం.ఎస్ .వై జిల్లా సభ్యులు కదిరి ఎల్లాజీ,కొండ్రు రామసూరప్పుడు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి,వాసుపల్లి జానకిరామ్, మారుపల్లి రాము,మాజీ కౌన్సిలర్లు మైలపల్లి లక్ష్మణరావు, పాసి స్వర్ణలత, గుండాసు మధు నాయుడు, గొరపల్లి సన్యాసిరావు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, ఏ.సూర్య ప్రకాష్, గేదెల సత్యనారాయణ ,కందివలస నరేంద్ర కుమార్, ఎచ్చర్ల హరి, ప్రగడ చంటి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన



ములగాడ: పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 40వ వార్డు ఎకేసీ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టబోయే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి పశ్చిమ నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ శంకుస్థాపన చేసారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు

డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రధమ ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. గడిచిన రెండేళ్ళ పాలనలో సుమారు లక్షల కోట్ల రూపాయలతో పేద, బడుగు, బలహీన ప్రజలకు సంక్షేమ పధకాలను అందించామన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా వైకాపా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ వైకాపా కార్పొరేటర్ ఇఇ రత్నాలరాజు, డిఇ ఏడుకొండలు, ఎఇ సత్యనారాయణ, డాక్టర్ షబ్నమ్, సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్లు ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు తదితరులతో పాటు స్థానిక వైకాపా నాయకులు, పిలా అనంత్, వరపల మహేష్, సోమదుల సురేష్, అన్నెపు సూర్యనారాయణ,గంటా వర్మ, గుండపు శ్రీను, గుండపు అశోక్, నర్సింగ్, యారాడ మధు, జెర్రిపోతుల శివ, గొర్రెల సత్తిబాబు,శంకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన గోపీ




పరవాడ : పరవాడ మండలం గొర్లివానిపాలెం పంచాయితీ పరిధిలో స్మార్ట్ పూరి వారి ఆధ్వర్యంలో గోర్లీవానిపాలెం సర్పంచ్ గొర్లీ అమ్మలు కుమారుడు వైస్సార్సీపీ నాయకులు గొర్లి గోపి 30 మంది నిరుపేదలు కు 10 రకాలు నిత్యవరస సరుకులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ పైలా అప్పారావు మరియు గొర్లి శ్రీనివాసరావు, గొర్లి శివాజీ మరియు స్మార్ట్ పూరి సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ సెంటర్ ను పరిశీలన

### పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప

### తెదేపా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు



పెద్దాపురం : పెద్దాపురం మరిడమ్మ దేవాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వ్యాక్సి నేషన్ సెంటర్ ను పరిశీలించిన పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చినరాజప్ప మరియు మాజీ మున్సిపల్ ఛైర్మన్, తెదేపా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు ఈ సందర్భంగా శాసనసభ్యులు వైద్యులకు వ్యాక్సినేషన్ పై తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ శ్రీ బొడ్డు బంగారు బాబు గారు, రాష్ట్ర పార్టీ కార్యాలయ కార్యదర్శి కాకినాడ రామారావు, మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, పెద్దాపురం వ్యవసాయ మార్కెటింగ్ కమీటీ డైరక్టర్ యాళ్ల వీరబాబు, కసిరెడ్డి సత్తిబాబు, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## ఐసోలేషన్ సెంటర్ కి అపెక్స్ కంపెనీ వారు ఆక్సిజన్ కాన్సెంట్రేటర్ అందజేత




పెద్దాపురం : జి.రాగంపేట గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్ బాబు గారు ఏర్పాటు చేసిన విలేజ్ ఐసోలేషన్ సెంటర్ కి అపెక్స్ కంపెనీ వారు ఆక్సిజన్ కాన్సెంట్రేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు, సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఉబా జాన్ మోజేశ్, సామర్లకోట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు సల్లూరు కళ్యాణ్, జి.రాగంపేట పంచాయతీ సెక్రటరీ సెలట్ రాజు, వార్డు మెంబెర్స్ ఏఎన్ఎం మరియు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు విలేజ్ ఐసోలేషన్ఏర్పాటు చేసి కారోన కట్టాడిలో భాగంగా గ్రామానికి అన్నివిధాలుగా సహాయ పడుతున్న సర్పంచ్ బుంగా శేఖర్ బాబుని మరియు విలువైనటువంటి ఆక్సీజన్ కాన్సెంట్రేషన్ ని అందచేసిన అపెక్స్ కంపెనీ వారిని అభినందించారు

## మాస్టర్ విశ్వనాధం మృతికి తీవ్ర దిగ్భ్రాంతి

### - తొమ్మిది నెలలు అయిన జీతాలు ఇవ్వలేదని ప్రభుత్వం పై ఆగ్రహం

### - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : హుకుంపేట మండలం తాడిపుట్టు పంచాయితీ గడుగుపల్లి గ్రామానికి చెందిన మాస్టర్ కిరసాని విశ్వనాధం సీలేరు గర్ల్స్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వర్తిస్తున్నాడు గత వారం రోజుల క్రితం నుండి గొంతుకి కాయ రావటం తో కేజీహెచ్ లో జాయినింగ్ అవటం జరిగింది ఆపరేషన్ కూడా జరిగింది. ఇంత జరుగుతున్న విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదు ఎంత దౌర్భాగ్యం ఈ పరిస్తితి వైసీపీ ప్రభుత్వం లో ఏర్పడింది ఉద్యోగం వచ్చి పది నెలలు కావస్తున్నా సీఎఫ్ఎంఎస్ ఐడీ చేయని దుస్తితి లో రాష్ట్ర ప్రభుత్వం ఉంది ప్రభుత్వ వైపాల్యం వాళ్ళే అసమర్ధత వల్లే కిరాసాని విశ్వనాధం మృతదేహం వద్ద నుండి డీడీ విజయకుమార్ తో ఫోన్ లో మాట్లాడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి కిరసాని విశ్వనాధం మాస్టర్ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చే విధంగా సంబంధిత అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు మాస్టర్ కి నివాళి అర్పించిన వారిలో హుకుంపేట జెడ్పీటీసీ అభ్యర్ధి సాగర సుబ్బారావు, తడిపుట్టు సర్పంచ్ సోమెలి సత్యవతి, మఠం ఎంపిటీసీ అభ్యర్థి శశి భుసన్, సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, హుకుం పేట మండల టీడీపీ నాయకులు సోమెలి లక్ష్మయ్య, స్వామి, మహేష్, మురళి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్థివిలువ ఆధారంగా ఇంటిపన్ను వేసే విధానం విరమించుకోవాలి

## - చెత్తపైన పన్ను వేయాలనే ఆలోచన విరమించుకోవాలి
## - పట్టణ పౌర సంఘాల సమైఖ్య రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్



పెద్దాపురం : ఆస్థిపన్ను పెంపుదలకు అద్దె ప్రాతిపదికన కాకుండా రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగా చేయడం దారుణం అని, పన్నులు పాత విధానంలోనే కొనసాగించాలని, చెత్తపైన పన్నును ఆలోచనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పట్టణ పౌర సంఘాల సమైక్య రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. సమైక్య కన్వీనర్ సిరపురపు శ్రీనివాస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కరోనాతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో పడ్డారని, ఆదాయాలు పడిపోయాయని, జీవనమే కష్టంగా మారిందని, ఈ స్థితిలో ప్రజలను ప్రభుత్వాలు ఆదుకోవాలి కానీ పన్నుల భారం వెయ్యకూడదని అన్నారు. కేంద్రం, రాష్టంరం ఇబ్బడిముబ్బడిగా పెంచుతున్న పన్నులు రద్దు చేసి, ప్రజలకు ఉపసమనం కల్పించాలని విజ్ఞాప్తి చేసారు. ప్రజల ప్రాణాలు కాపాడడానికి, వైద్య సౌకర్యాల కల్పనకై దృష్టి పెట్టాలని అంతే గాని ప్రజల నుండి ఎలా వసూళ్లు చేయాలనే దానిమీద దృష్టి పెట్టవద్దని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో ఆస్తివిలువాధారిత పన్ను విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజలపై పన్నుల భారాన్ని మోపతున్నారని, దీని వలన అనేక రెట్లు ఇంటిపన్ను పెరుగుతుందని, ఇంటి యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా ప్రభావం పడుతుందని అన్నారు. ఇదేకాకుండా ఈ నెల నుండి చెత్తపన్నును కొత్తగా ప్రకటించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రతి కుటుంబము, ప్రతీవ్యాపారీ నెలకు చెత్తపన్ను అధనంగా చెల్లించాలని, మంచినీరు, డ్రైనేజీ ఛార్జీలు పెంచడానికి రంగం సిద్ధం చేశారని అన్నారు. ప్రతిపనికీ రేటు కట్టి నిర్వహణా ఖర్చుల మెత్తాన్ని ప్రజలనుండి రాబట్టాలని నిర్ణయించడం బాధాకరం అని తెలిపారు. ఇక నుండి ప్రతీ సంవత్సరం ఇంటి పన్నులు, యూజర్ ఛార్జీలు పెరుగుతూ ఉంటాయని ఇన్ని రకాల పన్నులను ప్రజలు చెల్లించే స్థితిలో లేరని, కావున తక్షనమే ఈ భారాలను ఉపసంహరిచాలని కోరుతున్నామని తెలిపారు. ఆస్తివిలువ ఆధారంగా ఇంటి పన్ను విధించే చట్ట సవరణల జి.వో. 198 రద్దు చేయాలని, మున్సిపాలిటీ విడుదల చేసిన ఆస్తిపన్ను నోటిఫికేషన్ ఉపసంహరిచాలని, చెత్తపన్ను పూర్తిగా నిలిపివేయాలని, మంచినీరు, డ్రైనేజీ ఛార్జీలు పెంచే 196, 197 జీవోలను రద్దుపర్చాలని, ప్రజలు కరోనా కష్టాల్లో వున్నందున గత సంవత్సరం తెలంగాణా ప్రభుత్వం రద్దు చేసిన విధంగా మన రాష్ట్రంలో 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఆస్తిపన్ను రద్దుపర్చాలని, వైద్య, పారిశుద్య సౌకర్యాలు మెరుగుపర్చాలని, కరోనా బారి నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేసారు. కౌన్సిల్ సమావేశం రోజు మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేయాలని, జూలై 2 వ తేదీ నాటికి పట్టణంలో ఉన్న అన్ని ఇళ్ళ వారి నుండి,

వ్యాపారస్థుల నుండి అభ్యంతర పత్రాలు మున్సిపాల్టిల్లో అందించే విధంగా చేయాలని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో లాయర్ అసోషియెషన్ నాయకులు మణి,.వినియోగదారుల పోరం అధ్యక్షులు బళ్ళమూడి సూర్యనారాయణ, బంగారం వర్తక సంఘం నాయకులు బి.సత్యనారాయణ మూర్తి, మార్వాడి నాయకులు సంజీవ్ కుమార్, కిరాణా వర్తక సంఘం నాయకులు గ్రంది రమేష్, రైతు సంఘం నాయకులు తాళ్ళూరి ప్రసాద్, గెడ్డం రాము, టైలర్స్ యూనియన్ నాయకులు ఆకాశపు సత్యనారాయణ, ఫోటో స్టూడియెొ యూనియన్ నాయకులు కె.వీరభద్రరావు, ఎస్.ఎల్.రెడ్డి, సిహెచ్. సింహాచలం, సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, బుడతా రవీంద్ర, సిరిపురపు మరిడియ్య, నెక్కల నరసింహమూర్తి, ఆర్.వీరాజు, సిహెచ్.విశ్వనాథం, కె.అప్పన్న, డి.కృష్ణ, ఎన్.సూరిబాబు, డి.క్రాంతి కుమార్, సిహెచ్. సింహాచలం తదితరులు పాల్గోన్నారు.

# దివిస్ ఆధ్వర్యంలో శ్మశాన వాటిక అభివృద్ధి



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ గ్రామం లో ఉన్న దీవిస్ యాజమాన్యం చిప్పాడ పంచాయతీకి నమ్మివానిపాలెం లో శనివారం శ్మశాన వాటిక అభివృద్ధి, కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో సుమారు 120 మొక్కలు నాటారు.మొదటి మొక్కను దివిస్ డైరెక్టర్ రావు దివి నాటారు. ఈ సందర్భంగా మధు సూదనరావు దివి మాట్లాడుతూ, దివిస్ ఎల్లప్పుడూ ప్లాంటేషన్ డ్రైవ్‌లను ది వీ స్ ప్రోత్సహిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమం లో దివీస్ సి ఎస్ ఆర్ ఆఫీసర్ బాలకృష్ణ, నరసింహ రావు, నాగ రాజు, వైసిపి నాయకులు సూరిబాబు, సర గడ రాజారెడ్డి మరియు వార్డ్ సభ్యులు రామసూరి, బంగారప్పడు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరి పై మీడియా సెంటర్ ఏర్పాటు



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానం గాలిగోపురం పక్కన మీడియా మిత్రుల కోసం మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశారు. మీడియాకు సౌకర్యాలను కల్పించాలన్న ఈఓ గారి ఆదేశాల మేరకు దీన్ని ఏర్పాటుచేశారు. వీవీఐపీలు, మంత్రులెవరైనా వస్తే ఇక్కడే బైట్లు తీసుకోవచ్చని కూర్చొని చిట్ చాట్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. మీడియా సెంటర్ ను ట్రస్టుబోర్డు సభ్యులు దినేష్ రాజు సూరిశెట్టి సూరిబాబు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో మీడియా సెంటర్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని దినేష్ రాజు తెలిపారు మీడియా మిత్రులు స్వామివారిని దర్శించుకుని మీడియా సెంటర్ లో ఉండాలని కోరారు. జర్నలిస్టులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని సూరిబాబు పిలుపునిచ్చారు.

# విశాఖ మన్యంలో అనంతగిరి మండల పరిధిలో మారుమూల పంచాయతీలకు నెట్వర్క్ సదుపాయం కల్పించాలి

## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి రాజు డిమాండ్



అనంతగిరి : అనంతగిరి మండలం పరిధిలోగల పినకోట, పెదకోట,కివర్ల, జీనబాడు, గరుగుబిల్లి, పెద్ద బిడ్డ,వంటి సుమారు 150 పైగ గ్రామాలు, మారుమూల గ్రామ పంచాయతీలకు పలు ప్రభుత్వ శాఖలలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, మాతాశిశు సంక్షేమ కేంద్రాలు,ప్రాథమికోన్నత పాఠశాలలు నిత్యావసర సరుకుల పంపిణీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పశుగ్రాస కేంద్రాలు ఉన్నాకానీ ప్రస్తుతం మనదేశంలో ఇంత హైటెక్ టెక్నాలజీ అభివృద్ధి చెందు తునప్పటికీ ఇంకాఆదివాసి మారుమూల ప్రాంతాలలో కనీసం ప్రభుత్వ పథకాలకు ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి వీలుగా ప్రజలకు అందుబాటులో ఇంటర్నెట్ నెట్వర్క్ ద్వారా మీసేవ సెంటర్లు ఆన్లైన్ సెంటర్లు ద్వారా నమోదు చేసుకోవడానికి ప్రజలకు అందుబాటులో తీసుకు రాకపోవడం ఆదివాసి ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వం చూపిస్తున్న పినతల్లి ప్రేమ చాలా దారుణం అని బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులకు ఇదివరకు వినతి పత్రం చాలాసార్లు అందజేసినా అధికారులు అస్సలు పట్టించుకోవడం లేదన్నారు.ఈ డిజిటల్ ప్రపంచంలో....

ఎన్నో దశాబ్దాలుగా ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు ఆన్లైన్ నమోదులు అప్లై లు చేయడానికి కూడా వాగులు వంకలు కొండలు కోనలు చెరువులు దాటి ఒక రోజంతా వేచించి సుమారు 15 నుండి 25 కిలోమీటర్లు దూరంలో కాలినడకన ఆటోలలో అధిక ఛార్జీలు చెల్లించి ప్రయాణించి మండల కేంద్రాలకు వస్తే తప్ప ఆన్లైన్లో అప్లై చేయలేని దుస్థితి ఏర్పడుతుంది. అందుకే ఆయా పంచాయతీ లలో ప్రజలకు సక్రమంగా ప్రభుత్వపథకాలు అన్ని అందని పరిస్థితి ఏర్పడుతుంది.ప్రభుత్వ శాఖలో పని చేసేవారికి కూడా ఆన్ లైన్ సేవలు ప్రజలకు అందించలేక పోతున్నారని సచి వాలయం లో ప్రజలకు కులదృ వీ కరణ మరియు ఇతర సేవలు చేయుటకు కష్టతరం ఏర్పడుతుంది, ,పినకోట, పెద్ద కోట, కీవర్ల, జీనబాడు, పెద్ద బిడ్డ,భీంపోలు,గుమ్మకోట గ్రామాల్లో నెట్ వర్కింగ్ సదుపాయాలు లేక గ్రామపంచాయతీ ఆదివాసీ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.

కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఈ మారుమూల గ్రామపంచాయతీలకు ఇంటర్నెట్ నెట్వర్క్ సదుపాయం అందుబాటులోకి తీసుకువచ్చి మీసేవలు ఆన్లైన్ సెంటర్ల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందే విధంగా ప్రభుత్వ శాఖలో పని చేసే వారికి కూడా సులువుగా ఆన్లైన్ అప్లై లు నమోదులు పంపిణీ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా సులభతరం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజాప్రతినిధులకు బిజెపి మండల ప్రధానకార్యదర్శి, మరియు జడ్పిటిసి.అభ్యర్థి, శెట్టి.రాజు డిమాండ్ చేశారు.

# ముమ్మరంగా కోవిడ్ వ్యాక్సినేషన్



గొలుగొండ : గొలుగొండ మండలం గుండుపాల గ్రామ పంచాయతీ జి.కొత్తూరు గ్రామంలో వైద్యాధికారి శ్యామ్‌కుమార్ ఆధ్వర్యం కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసిపి నాయకులు సత్యనారాయణ సచివాలయం సిబ్బంది , అశ కార్యకర్త పలువురు పాల్గన్నారు. అదే విధంగా జోగంపేట అంగన్వాడీ కేంద్రములో 5సం లోపు పిల్లల తల్లిలకు వ్యాక్సిన్ వేశారు.

# ఆస్తిపన్ను మదింపు కొరకు మూలధన విలువ వ్యవస్థను అనుసరించు నిర్ణయం సరికాదు

## విసిసిఐ అధ్యక్షులు జి.వీరమోహన్

విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ (జివియంసి) వారు ప్రతిపాదించిన ఆస్తిపన్ను సవరణకు సంబంధించి విజగపటం ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ, విశాఖ ఆటోనగర్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రియలిస్ట్స్ అసోసియేషన్, లఘు ఉద్యోగ్ భారతి, ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్స్ ఆఫ్ అసోసియేషన్, విజగపటం క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్స్, ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్నం అపార్టుమెంట్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే ఉమ్మడిగా జారీ చేసిన పత్రికా ప్రకటన.

ఈ సందర్భంగా వి.సి.సి.ఐ. అధ్యక్షులు జి.వీరమోహన్ మాట్లాడుతూ 'ఆస్తిపన్ను మదింపు కొరకు మూలధన విలువ వ్యవస్థను అనుసరించు నిర్ణయం సరికాదని జి.వి.ఎమ్.సి. మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేయవలసనదిగా అనేక సంస్థ మరియు వ్యక్తులు వి.సి.సి.ఐ.ను సంప్రదిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆస్తి పన్ను చెల్లింపును అద్దె విలువకు బదులుగా మూలధనం ఆధారంగా నివాసముల కొరకు 0.15% నివాసేతర/వాణిజ్యములు కొరకు 0.30% మరియు ఖాళీ స్థలముల కొరకు 0.50% మరియు పన్ను విలువపైన 8% ల్కైబ్రరీ సెస్సు చెల్లించే మూలధన విలువ ఆధారిత ఆస్తి పన్ను విధానంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశ పెట్టుటకు ప్రతిపాదించినది. ఈ పన్ను శాతంలు అత్యధికంగా ఉన్నాయి మరియు కోవిడ్ మహమ్మారీ కాలంలో ఈ స్థాయి పన్నులు చెల్లించే స్థితిలో ప్రజలు లేరని వీరమోహన్ వివరించారు. ఈ మూలధన విలువ వ్యవస్థ పన్నులు సుస్థిరమైన రియల్ ఎస్టేట్ రంగాలకు అనుకూలంగా ఉంటాయి తప్ప మన భారతదేశంనకు సరిపడవు. గత 30 సంవత్సరాల కాలంలో మార్కెట్ విలువలు 50 నుండి 200 రెట్లు పెరిగాయి. ఉదాహరణకు 30 ఏళ్ళ క్రితం మధురవాడలో చ॥గజం రూ.200/- ఉంటే ప్రస్తుతం చ? గజం రూ.30,000/- ఉంది. అంటే విషయంలో 150 రెట్లు పెరిగినది. అలాగే 30 ఏళ్ళ క్రితం రెండు పడక గదుల (2 బెడ్‌రూం) ఫ్లాట్ రూ.2000/- ఉంటే ప్రస్తుతం అదే ఫ్లాట్ రూ? 10,000/-గా ఉంది. అలాగే గత 30 ఏళ్ళుగా పన్నులు సైతం 5 రెట్లు పెరిగాయి. ఒకవేళ మూలధనం విలువ ననుసరించి పన్నులు ఉంటే అవి 5000% నుండి 20000% వరకు ఈ 30 ఏళ్ళలో పన్నులు పైకి ఎగబాకేవి. ఈ క్రింది కారణముల వలన ప్రజలు ఈ ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం జి.వి.ఎమ్.సి. వారు మూలధన విలవకు చేరుకునేంత వరకు ప్రతి ఏటా ఆస్తిపన్నును 15% పెంచుతూ ఉంటారు. ఈ విధానం అనేక సంవత్సరాలు కొనసాగుతూనే ఉంటుంది. అలాగే ప్రతి ఏటా మార్కెట్ విలువ పెరుగుతూ ఉంటుంది. ఈ నిబంధన కారణంగా ప్రతి ఏటా కనీసం 15% పన్నులు పెరుగుతాయి.

మార్కెట్ విలవలు పెరిగినప్పుడల్లా, వాటంతటవే ఆస్తి పన్నులు పెరగటం (సవరించబడటం) ఆస్తి యజమానులకు పెనుభారం అవుతుంది. ప్రత్యేకించి ప్రభుత్వ కాలానుగుణంగా మార్కెట్ విలువలు 20% నుండి 50% వరకు పెంచినపుడు వార్షిక మరియు అసాధారణ పెరుగుదల ప్రజలకు ఇబ్బందికరం.ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం, జి.వి.ఎమ్.సి. వారు రిజిస్ట్రేషన్ శాఖ యొక్క మార్కెట్ విలువలను పొంది మూలధన విలువను నిర్ధారిస్తారు. ఆదాయాన్ని పెంచాలనే దృష్టితో కొంతమంది ఈ మార్కెట్ విలువలను ఎలాంటి శాస్త్రీయపరమైన పద్ధతి లేకుండా నిర్ణయిస్తారు. ఇలా నిర్ణయించిన దానికి చట్టపరమైన అనుమతి ఏది ఉండదు. ఇలాంటి వాటిని ప్రతిపదికగా తీసుకుని వార్షిక లేదా శాశ్వత పన్ను సవరింపులు చేపట్టటం సరికాదు.ఒక స్థల కొనుక్కొని భవిష్యత్తులో ఒక ఇల్లు కట్టుకోవాలనేది ప్రతి ఒక్కరికల. అలాంటి ఖాళీ స్థలంపైన మూలధన విలువలో 0.50% పన్ను విధించటం వారికి పెనుభారం అవుతుంది. అంతేకాక స్థల కొనుక్కోకుండా ప్రభుత్వం వారిని అడ్డగించటమేకాక వారి మానవ హక్కులకు కూడ భాగం కలిగించటమే అవుతుంది. నగరంలో అత్యధిక భాగం భవనాలు అనుమతించిన ఫ్లానుకు కొంతమేరకు వ్యత్యాసంలో ఉంటాయి. దీనిపై ప్రతి ఏటా జరిమానాలు విధించడం సహజ న్యాయానికి విరుద్దం మరియు ఇది అవినీతి ప్రోత్సాహానికి ఆస్కారం కావచ్చును. అందువలన ఈ క్లాజులు తొలగించాలి. ప్రస్తుతం డిజిటల్ యుగంలో చదవటం మరియు అధ్యయనం చేయటం అంతా ఆన్‌ల్కెన్ లోనే జరుగుతున్న మన రాష్ట్రంలో గ్రంథాలయములు చాలా స్వల్పం. కోసం 8% పన్నులు వసూలు చేయటంలో అర్ధంలేదు. దీనిని నామమాత్రపు 1% పన్నుగా కుదించాలి.

**విధాన లోపాలు** : తీర్మానం నెం.1976 అధికారులచే ఆమోదించబడినది. ఎన్నికైన నూతన కౌన్సిల్ మార్చి 2021లో బాధ్యతలు చేపట్టినది. నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ ఈ తీర్మానంను ఆమోదించలేదు. అందువలన ఈ తీర్మానం చెల్లుబాటు కాదు. ప్రభుత్వ ఉత్తర్వు క్లాజు 6 ప్రకారం, కౌన్సిల్‌వారు ముసాయిదా ప్రకటన ప్రచురణమ్ ముందుగా ఆస్తి పన్ను బోర్డును సంప్రదించాలి. ఆస్తి పన్ను బోర్డు ఏర్పాటు కాని ముసాయిదా ప్రకటన పరిశీలన కాని జరుగలేదు. కనుక ఈ ప్రకటన చెల్లుబాటు కాదు. దత్తత ప్రక్రియ మరియు అనుసరించిన విధానం చట్టం నియమావళికి పూర్తిగా విరుద్ధం.

**ఇతర అంశములు :**

ఆస్తిని నివాస/నివాసేతర ప్రయోజనాలు కొరకు యజమాని లేదా అద్దెవారు వాడకం ద్వారా, ఆస్తి వినియోగదారులు విలువను మాత్రమే వాడతారు. ఆస్తిని విక్రయించినపుడు మాత్రమే, అది మారకం విలువను ఇస్తుంది. ఆస్తి వాడకం మీద మాత్రమే ఆస్తి యజమాని చేత ఆస్తి నన్ను నగరపాలక సంస్థకు చెల్లించబడుతుంది. కనుక మూలధన విలువ పైన పన్ను విధించడం ప్రజల అభిష్టానికి వ్యతిరేకమవుతుంది. రిజిస్ట్రేషన్ కార్యాలయం అపార్టుమెంట్‌లు మరియు వ్యక్తిగత ఇళ్ళు కొరకు వేర్వేరు మదింపు విధానాలు అనుసరిస్తుందదది. ఒకేసైజు భవనములకు విభిన్నమైన పన్ను విధింపులు ఉండటం చట్టవిరుద్ధం. రాష్టం ఇప్పటికే 0.15% నుంచి 0.50% వరకు పన్ను పెంచుతున్నట్లు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించినది. మూల ధనం విలువు మార్పుపై ప్రజాభిప్రయం అగడలేదు. ఇది చట్టవిరుద్ధం. పునరాలోచన చేసిన నూతన పద్ధతి 1-4-2021 నుండి అమలు చేయటం సరికాదు. అత్యంత కష్టకాలంలో ప్రభుత్వం మరియు జి.వి.ఎమ్.సి. ఈ ప్రతిపాదన చేశాయి. 2020 మరియు 2021 సంవత్సరాలు కోవిడ్ మరియు బ్లాక్ ఫంగస్ కారణంగా చాలా దారుణంగా ఉన్నాయి. హాస్పిటల్ పాలుకావటం, చనిపోవటం, లాక్ డౌన్‌లు, ఉద్యోగాలు పోవటం, వ్యాపారాలు మూసివేయటం, అద్దెలు తగ్గించటం మరియు ధరలు పెరుగుదలు ప్రజలను కష్టాల పాలుచేసాయి. రాబోయే కోవిడ్ 3వ దశ ప్రజలను మరింత దుర్భర స్థితికి దిగజార్చవచ్చును. ఇలాంటి కష్టకాలంలో, పన్నులు తగ్గించటం ద్వారా ప్రభుత్వం నుండి సహాయం ఆశిస్తున్నారు. మానవతా దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వం మరియు జి.వి.ఎమ్.సి. వారు ఈ పన్ను పెంపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని మరియు ఆస్తి పన్నుపైన కొంత రాయితీ కల్పించాలని ప్రజలు కోరుచున్నారు. ఇప్పటికీ కొన్ని రాష్ట్రాలు ఆస్తి పన్నుపైన అనేక రాయితీలను ప్రకటించాయి.

మురుగునీటి పారుదల మరియు నీటి ఛార్జీలు 100% వసూలు చేస్తున్నారు. కనీసం కల్పించాల్సిన మౌలిక సదుపాయాలను సైతం వ్యాపార సరళిగా చేయటం మానవ హక్కుల ఉల్లంఘన అవుతుంది. కనుక ఇలాంటివి ఉపసంహరించుకోవలసినదిగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. మూలధన విలువపైన ఆస్తిపన్ను లెక్కింపు విధానంను వదిలిపెట్టి, అద్దె విలువ ఆధారంగా లెక్కించే ఆస్తి పన్ను విధానం కొనసాగించవలసినదిగా ప్రభుత్వంను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం తరపున కోరుచున్నాము. నగదు ప్రోత్సాహకాలు ద్వారా అత్యధికమంది ప్రజలకు సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రివర్యులను మహమ్మారి కారణంగా కష్టాలు పాల్కెన ప్రజలకు ఆస్తి పన్నులో 50% రాయితీని ప్రకటించి ఆదుకోవల సినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ ఆస్తి పన్ను పెంపుదలపై విశాఖ ప్రజలు తమ అభిప్రాయా లను/అభ్యర్ధలను జి.వి.ఎమ్.సి.వారికి తెలియపరచవలసిందిగా కోరుచున్నాము.

# చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతాం

- పుట్టినరోజు వేడుకలు ఆడంబరాలకు దూరంగా ఉండి ప్రజా సంబంధిత సేవా కార్యక్రమాలు చేపట్టండి
- కరోనా వారియర్స్, జర్నలిస్టులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన డాక్టర్ రఘు, బొగ్గు శ్రీను




కంచరపాలెం : సురక్ష హాస్పిటల్ అధినేత, జనసేన ఉత్తరాంధ్ర పార్లమెంటరీ కమిటీ మెంబర్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు జన్మదిన వారోత్సవాల వేడుకలలో భాగంగా శనివారం బొగ్గు శ్రీను మిత్ర మండలి సౌజన్యముతో డాక్టర్ బొడ్డేపల్లి యువసేన సంయుక్తంగా ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తింపు పొందిన కొంతమంది ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన పాత్రికేయులకు నిత్యావసర వస్తువులు 25కేజీల రైస్ బ్యాగ్,1కేజీ ఆయిల్,1కేజీ కందిపప్పు, ఒక కేజీ చింతపండు, ఒక కేజీ పంచదార పంపిణీ చేశారు .ఈ సందర్భంగా జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను మాట్లాడుతూ ఈ నెల 29 న జనసేన ఉత్తరాంధ్ర పార్లమెంటరీ కమిటీ మెంబర్ డాక్టర్ బొడ్డేపల్లి రఘు జ జన్మదినం సందర్భంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించుకున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా నేడు జయ భారత్ నగర్ నూకాలమ్మ ఆలయంలో మెగా రక్తదాన శిబిరం, సోమవారం అమ్మ వారికి 1116 కొబ్బరికాయలు నివేదిక సమర్పించడం జరుగుతుందని, అదేవిధంగా యాచకులకు, వికలాంగులకు ,వృద్ధులకు , పండ్లు వితరణ నిత్యావసరాలు మందులు పంపిణీ వితరణ కార్యక్రమం జరుగు తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బొడ్డేపల్లి రఘు మాట్లాడుతూ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆడంబరాలకు దూరంగా ఉంటూ సేవా కార్యక్రమాలే పరమావధిగా నా మిత్రుడు బొగ్గు శ్రీను ఇటువంటి ప్రజా సంబంధిత సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రములో పలువురు మీడియా ప్రతినిధులు, మెగా చిరంజీవి యువత అధ్యక్షుడు ఎల్లాజీ ,మెగా అభిమానులు ధనరాజు, శిశిర్, బాషా, బొగ్గు శ్రీను మిత్ర మండలి సభ్యులు పుక్కల్లా ప్రసాద్, రమణారెడ్డి, అనిల్ సాయి, నవీన్, విజయవాడ శ్రీను, దీనబందు , రఘు, మరియు నిర్వాహకులు పాల్గున్నారు .

# గీతం బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశాలు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా నిర్వహిస్తున్న బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో 2021 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభించినట్లు గీతం ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్ చంద్రబాబు తెలిపారు. గీతం నుంచి బిఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులు పూర్తి చేసిన 130 మంది విద్యార్థులకు భారీ వేతనాలతో ఉద్యోగాలు లభించాయని ఆయన వెల్లడించారు.

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో చదివిన విద్యార్థులకు బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ, ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నామని, అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు.డిగ్రీ పూర్తి చేసిన వారికి ఎమ్మెస్సీలో అప్లైడ్ మేథ్స్, ఫిజిక్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ సైన్స్, కెమిస్ట్రీ, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బయోకెమిస్ట్రి, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కోర్సులు నిర్వహిస్తున్నామన్నారు. కోర్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను పరిశీలించాల్సిందిగా ప్రిన్సిపాల్ సూచించారు.

**ఇంజనీరింగ్ విద్యార్థులతో పోటీగా ఉద్యోగాలు :** గీతంలో ఉద్యోగాలు సాధిస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులతో పోటీ పడుతూ సైన్స్ విద్యార్థులు భారీ వేతనాలతో ఉద్యోగాలు సాధించారని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రాంగణ నియామకాలు విభాగం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. ఇప్పటి వరకు జివికే బయో, బయలాజికల్ -ఈ ప్రవేట్ లిమిటెడ్, సినర్జి లైఫ్ సైన్సెస్, విప్రో, హెక్సావేర్, డెల్లాయిట్. టిసిఎస్, ఇండియన్ ఇమ్యూనోలాజికల్స్, క్యూ-పాత్ ల్యాబ్స్, రామ్‌కో సిమెంట్స్, మారుతీ అర్గానిక్స్ సంస్థలు ఆన్‌లైన్‌లో ప్రాంగణ నియామకాలు జరిపి 130 మంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసుకున్నాయని ఆయన వెల్లడించారు.ఈ ఎంపికలో అత్యధికంగా గీతం సైన్స్ విద్యార్థులకు రూ.10 లక్షల వార్షిక వేతనం లభించిందన్నారు. ఎంపికైనవారిని ప్రిన్సిపాల్ అభినందించారు.

# మెగా గ్రౌండింగ్ మేళా విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్



విశాఖపట్నం : జిల్లాలో గృహనిర్మాణ కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ప్రణాళికాయుతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ "నవరత్నాలు -పేదలందరికి ఇళ్లు" మెగా గ్రౌండింగ్ మేళా పై జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం, అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇళ్లు కట్టించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం అమలులో హౌసింగ్ శాఖ సిబ్బందితో పాటు అన్ని శాఖల అధికారులు జిల్లా మరియు మండల స్థాయిలలో పని చేసి విజయవంతం గావించాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి విశాఖ డివిజన్, జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు, అనకాపల్లి డివిజన్, జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) కల్పనా కుమారి నర్సీపట్నం డివిజన్, జి.వి.ఎం.సి కమిషనర్ డా.జి.సృజన జి.వి.ఎం.సి పరిధిలో పేదలందరికి ఇళ్ల కార్యక్రమానికి ఇన్ చార్జిలుగా ఉంటారన్నారు. తదుపరి ప్రతి నియోజక వర్గానికి డిప్యూటి కలెక్టర్ స్థాయి అధికారిని, మండల స్థాయిలో మండల ప్రత్యేకాధికారిని నియమించడం జరిగిందన్నారు. అదే విధంగా మండలాల్లోని కొన్ని సచివాలయాలకు ఒక అధికారిని నియమించడం జరుగుతుందని, చివరిగా లే-అవుట్ స్థాయిలో సచివాలయ స్థాయి సిబ్బందిని బాధ్యులుగా నియమించడం జరుగుతుందన్నారు. ఈ ఐదు అంచెల ఎడ్మినిస్ట్రేటివ్ స్ట్రక్చర్ లో ప్రతి ఒక్కరు అంకిత భావంతో పని చేయాలన్నారు.

ఈ మెగా గ్రౌండింగ్ మేళాకు తేదీల వారీగా చేపట్టవలసిన పనులను వివరించారు. 26వ తేదిన జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహణ, 28వ తేదీన మండల ప్రత్యేకాధికారులు, మండల స్థాయిలో అధికారులకు, సిబ్బందికి శిక్షణ, ప్రజా ప్రతినిధులతో సమావేశాల నిర్వహణ, యాక్షన్ ప్లాన్ తయారు గావించుట. 29వ తేదిన సచివాలయాల స్థాయిలో శిక్షణ , 30వ తేదీన వాలంటీర్లు లబ్దిదారులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్దిష్టంగా నిర్వహించాలని అన్నారు. జూలై 1వ తేదీన గ్రౌండింగ్ మేళాకు శత శాతం లబ్దిదారులు హాజరు కావాలని, దీనికి గాను ప్రతి ఒక్కరూ సూక్ష్మ స్థాయిలో ప్రణాళికతో పని చేయాలని స్పష్టం చేశారు.

జాయింట్ కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలిపారు. అందరికీ అందుబాటులో వీలును బట్టి లే అవుట్ దగ్గరలోనే ఇసుకను వుంచుతామని చెప్పారు. ప్రతి మండలంలో ఒక ఇసుక డిపోను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్లు, ఎం .వేణుగోపాల రెడ్డి, పి. అరుణ్ బాబు, జి.వి.ఎం .సి కమిషనర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టరు (హౌసింగ్) కల్పనా కుమారి, హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్ శ్రీనివాసరావు, జిల్లా స్థాయి అధికారులు హాజరైయ్యారు.

# పంటల రవాణాపై ఆంక్షలు లేవు

## అగ్రికల్చర్ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య



అమరావతి: రాష్ట్రంలో పంటల రవాణాపై ఆంక్షలు లేవని అగ్రికల్చర్ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య స్పష్టం చేశారు. ఆమె శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మామిడి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. మామిడి పండ్ల కోసం 27 కిసాన్ రైళ్లను ఏర్పాటు చేశామని.. మామిడి ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. గత ఐదు వారాల నుంచి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. మిర్చి, పసుపు, అరటి, ఆరెంజ్ పంటలకు మద్దతు కల్పించామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో 25చోట్ల పండ్ల ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. జులై 8న 2 వేల గిడ్డంగుల నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందని పూనం మాలకొండయ్య వెల్లడించారు.

# ఏపీలో కొత్తగా 4,147 కరోనా కేసులు

అమరావతి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 96,121 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 4,147 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 38 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12,566 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 5,773 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 18 లక్షల 16 వేల 930 మంది డిశ్చార్జ్ అయ్యారు.

ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ శనివారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 46,126 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,16,37,606 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.




# నగర పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం

## - జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : నగర పరిశుభ్రతకు ప్రజల సహకారము అవసరమని మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. శనివారము ఆమె జివిఎంసి కమిషనర్ డా. జి. సృజనతో కలిసి, భారత ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు విశాఖపట్నం విచ్చేస్తున్న సందర్భంగా ఆయన వచ్చే మార్గం విశాఖపట్నం విమానాశ్రయం నుండి పోర్ట్ గెస్ట్ హౌస్ వరకూ, చుట్టుప్రక్కల ఉన్న పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ భారత ఉపరాష్ట్రపతి వచ్చే మార్గంలో చెత్త లేకుండా శుభ్రంగా ఉంచాలని, గ్రీన్ బెల్ట్ లో ఉన్న మొక్కలను కట్ చేసి అందంగా ఉండే విధంగా చూడాలన్నారు. పరిపాలనా రాజధాని త్వరలో విశాఖపట్నం వస్తున్న తరుణంలో నగరాన్ని మరింత సుందరంగా ఉండేందుకు ప్రజల సహకారం అవసరమని, రోడ్డుకిరు వైపులా డస్ట్ బిన్లు ఉన్నాయని, ప్రజలు చెత్తను రోడ్డుపై వేయకుండా డస్ట్ బిన్లలోనే వేయాలని సూచించారు. గ్రీన్ బెల్ట్ ఏరియాలోని ఫుట్ పాత్ లు ఆక్రమణకు గురికా కుండా చూడాలని, ప్రతి దుకాణం ముందు మూడు డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని శానిటరి అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి, పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్లు చిరంజీవి, సుధాకర్, శ్రీనివాస్, గణేష్ కుమార్, సిటీ వెటర్నరి డాక్టర్. కిషోర్, ఎఎంఒహెచ్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దుర్మార్గాలకు చిరునామాగా మార్చేశారు

## వైకాపా ప్రభుత్వంపై అచ్చెన్నాయుడు మండిపాటు



అమరావతి: చిత్తూరు జిల్లా రామసముద్రం మండలం ఆర్.నడింపల్లిలో తెదేపా నేత మునెప్పపై వైకాపా నేతలు కత్తులతో దాడి చేశారని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. మునెప్ప భూమిని కబ్జా చేయటంతోపాటు అడ్డుకున్నందుకు మారణాయుధాలతో దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. మునెప్పకు పార్టీ అండగా ఉండటంతోపాటు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు అచ్చెన్న ప్రకటన విడుదల చేశారు.

అభివృద్ధికి మారుపేరుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌ను అరాచకాలు, ఆకృత్యాలు, దౌర్జన్యాలు, దుర్మార్గాలకు చిరునామాగా మార్చేశారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పేదల ఆస్తులు ఆక్రమించి దాడులతో మారణహోమం సృష్టించేందుకే ఒక్క అవకాశం అడిగారా? అని నిలదీశారు. దాడులు జరగని రోజు, విధ్వంసం చోటుచేసుకోని ప్రాంతం లేదన్నట్లుగా రాష్ట్రం తయారైందన్నారు. అధికారం అండతో రాష్ట్రంలో రాజారెడ్డి కత్తుల రాజ్యాంగం అమలు చేస్తూ అడ్డుకున్న వారిని హతమార్చేందుకు తెగబడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యం, వైకాపా నేతల ఇష్టారాజ్యంతో ప్రజలు స్వేచ్ఛగా బతకలేకపోతున్నారన్నారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంలా జగన్ నిత్యం మండిస్తూనే ఉన్నారని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

# మూడో దశకు అవకాశాలు తక్కువే



దిల్లీ: భారత్‌లో కరోనా మూడో ఉద్ధృతి రావడానికి అవకాశాలు తక్కువగానే ఉన్నట్లు ఐసీఎంఆర్ అధ్యయనపత్రం వెల్లడించింది. ఒక వేళ వచ్చినా రెండో ఉద్ధృతి అంత తీవ్రంగా ఉండకపోవచ్చని పేర్కొంది. ఇప్పటి పరిస్థితులను, రాబోయే ఉద్ధృతులను ఎదుర్కోవడంలో వేగంగా సాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపింది. ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ బలరాం భార్గవ, వైద్యనిపుణులు సందీప్ మండల్, సమీరన్ పండా, లండన్‌లోని ఇంపీరియల్ కాలేజ్‌కు చెందిన నిమలన్ అరినమిన్‌పతి సంయుక్తంగా రూపొందించిన ఈ అధ్యయన పత్రం ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్‌లో ప్రచురితమైంది. రోగనిరోధకశక్తి క్షీణించడం, రోగనిరోధకశక్తిని తప్పించుకొనేలా వైరస్‌లో మార్పులు రావడం వంటి కారణాలు మూడో ఉద్ధృతికి దారితీసే అవకాశాలు తక్కువేనని ఇందులో అభిప్రాయపడ్డారు. రెండు సందర్భాల్లోనే మూడో ఉద్ధృతి తలెత్తడానికి ఆవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 1. కొత్త వేరియంట్‌కు అధిక సంక్రమణ శక్తి ఉండి, అదే సమయంలో అది రోగ నిరోధక శక్తిని తప్పించుకోగలగాలి. 2. సంక్రమణాన్ని తగ్గించగలిగే లాక్‌డౌన్‌ను పూర్తిగా ఎత్తేయాలి. ఈ రెండు కారణాల వల్ల ఒక వేళ మూడో వేవ్ వచ్చినప్పటికీ అది రెండో వేవ్ అంత తీవ్రంగా ఉండకపోవచ్చని వీరు అధ్యయన పత్రంలో అభిప్రాయపడ్డారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com